
ఆంధ్రజ్యోతి
రంజాన్ వేళలు | ఇఫ్తార్: 6.36 | సహర్ : 4.42 (సోమవారం)
ANDHRAJYOTHY



యాదాద్రి భువనగిరి
5
ఆదివారం 7 ఏప్రిల్ 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు

గుడ్డు డజన్ ధర : 65

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.159	231	261
సూర్యాపేట	రూ. 150	220	250
నల్లగొండ	రూ.159	231	262

ఉష్ణోగ్రత గరిష్ఠం 41.5 । కనిష్ఠం 25.0



నల్లగొండ జిల్లాకేంద్రం పరిధిలోని ఆర్జాలబావి సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఎండవేడిమి తట్టుకోలేక నీటిని తాగుతున్న మహిళా రైతు

సూర్య@ 44.5 డిగ్రీలు

- వడగాడ్పులతో అల్లాడుతున్న ప్రజలు
- అడుగంటిన చెరువులు, కుంటలు, కాల్వలు
- నాంపల్లి మండలంలో, పెన్‌పహాడ్ మండలాల్లో 44.5 డిగ్రీల ఉష్ణోగ్రత

భానుడి భగభగలు శనివారం నిప్పుల కుంపటిని తలపించాయి. తీవ్రమైన ఎండ వేడిమికి, అగడి గాలు లు తోడవడంతో ప్రజలు విలవిల్లాడారు. రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు జిల్లా ప్రజలను భయపెట్టిస్తున్నాయి. తాగునీటి కోసం మూగజీవాలు అల్లాడుతున్నాయి. చెరువులు, కుంటలు, కాల్వలు అ డుగంటిపోవడంతో మూగుజీవాలు నీటి కోసం అల్లాడుతున్నాయి. యాదగిరిగుట్టలో 43.8 డిగ్రీ ల ఉష్ణోగ్రదంతో భక్తులు చలువ పందిళ్ల కింద సేదతీరారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో శనివారం అత్యధికంగా నాంపల్లి మండలంలో, పెన్‌పహాడ్ మండలాల్లో 44.5 డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రత న మోదైంది. నల్లగొండ జిల్లా నాంపల్లి మండలంలో అత్యధికంగా 44.5 డిగ్రీలు, అత్యల్పంగా చింతపల్లి మండలంలో గొడకండ్ల 39.9 డిగ్రీలు, యాదాద్రి భు వనగిరి జిల్లా గుట్టలో అత్యధికంగా 43.8 డిగ్రీలు, తుర్కపల్లి మండలం మన్నెవారి తుర్కపల్లిలో అత్యల్పంగా 39.1 డిగ్రీలు, సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్‌లో అత్యధికంగా 44.5 డిగ్రీలు, అత్యల్పంగా తుంగతుర్తి మండలంలో 40.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.



భువనగిరి పరిధిలోని భువనగిరి-భూదాన్‌పోచంపల్లి రహదారిలో చున్నీ గొడుగుతో ప్రయాణం..

ఎండల ఎఫెక్ట్.. చెక్‌పోస్టు బంద్



నిర్మానుష్యంగా చెక్‌పోస్ట్

ఎండల తీవ్రత అధికమవుతుండటంతో ప్రజలు, అధికారులు బయటకు వెళ్లలేని పరిస్థితి. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన వెలువడినప్పటి నుం చి భువనగిరి మండలం రాయిగిరి-మోత్కూరు రహదారిపై పోలీసు చెక్‌పోస్టు ఏర్పాటు చేశారు. భువనగిరి లోక్‌సభ పరిధిలోని ఈరోడ్డు వెంట చెక్‌పోస్టును ఏర్పా టు చేసి సీసీ కెమెరాల ద్వారా వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్నారు. అయితే ఎండలలు అధికంగా ఉండడంతో వాహన తనిఖీలకు విరామం ప్రకటించారు. ఓ పది రోజుల తర్వాత తనిఖీలు చేపట్టనున్నట్లు తెలిసింది.

- నల్లగొండ, భువనగిరి అర్బన్

ఒకే ఒక్క సభ్యురాలు

- సమస్యలపై ప్రశ్నించే వారే లేరు
- అధికారులు సమన్వయంతో పని చేయాలి: ఎంపీపీ



మోత్కూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న ఒకే ఒక్క ఎంపీటీసీ (ఉపాధ్యక్షురాలు) లక్ష్మి

మోత్కూరు, ఏప్రిల్ 6: మోత్కూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో శనివారం చిత్రమైన దృశ్యం కన్పించింది. ఒక ఎంపీటీసీ సభ్యురాలు రచ్చ కల్పన ఎంపీపీగా సమావేశానికి అధ్యక్షత వహించగా మరొక ఎంపీటీసీ సభ్యురాలు బుషిపాక లక్ష్మీ (వైస్‌ఛైర్మన్) సభ్యుల స్థానంలో కూర్చున్నారు. అధికారులు, వీరిద్దరితోనే సర్వసభ్య సమావేశం కొనసాగింది. ఇద్దరు సభ్యులతో సమావేశం నిర్వహించడమేమిటనుకుంటున్నారా...? మండల పరిషత్‌లో ఉన్నదే నలుగురు ఎంపీటీసీ సభ్యులు. ఎంపీపీ, వైస్ ఎంపీపీని మినహాయిస్తే మిగిలిన ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు గైర్హాజరయ్యారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగియడంతో వారు వచ్చే అవకాశం లేదు. దీంతో ఎంపీపీ, వైస్ ఎంపీపీతోనే సమావేశం నడిచింది.

ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలి: ఎంపీపీ

వేసవి కాలం అయినందున గ్రామాల్లో ప్రజలకు మంచినీటి ఎద్దడి లేకుండా చూడాలని ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహారెడ్డి కోరారు. గామ పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు సమన్వయంతో పనిచేయాలన్నారు. గ్రామాల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం సమస్యలు లేకుండా చూడాలన్నారు. సమావేశం ఎజెండాలో పేర్కొన్న అంశాల వారీగా ఆయా శాఖల అధికారులు వేదిక వద్దకు వెళ్లి తమ నివేదికలు చదివి వినిపించగా ఎంపీపీ కల్పన మాత్రమే వారిని ఒకట్రెండు ప్రశ్నలు అడిగి వివరణ తీసుకున్నారు తప్ప సభ్యుల గ్యాలరీ నుంచి ప్రశ్నలే లేవు. సమావేశంలో ఎంపీడీవో పి.మనోహర్‌రెడ్డి, ఎంపీవో రవూఫ్‌అలి, ఏవో కె.స్వప్న, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు దామోదర్, వెంకటేశ్వర్లు, ఏపీఓ కరుణాకర్, ఏపీఎం వెంకటేశ్వర్లు, సీడీపీవో జ్యోత్స్న, హార్టికల్చర్ క్లస్టర్ అధికారి నసీమా, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఇబ్బందుల్లేకుండా తాగునీటి సరఫరా

కలెక్టర్ జెండగే




కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్

భువనగిరి అర్బన్, ఏప్రిల్ 6: ఎలాంటి ఇబ్బందుల్లేకుండా తాగునీటి సరఫరా చేయాలని కలెక్టర్ హనుమంతు కే. జెండగే అధి కారులను ఆదేశించా రు. కలెక్టరేట్‌లో శనివా రం అధికారులతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ నీటి సరఫరా, పవర్ బోర్లు, చేతి పంపులే కాకుండా ప్రతీ గ్రామం, వార్డుల్లో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రజా అవసరాలకు తగిన సరఫరా ఉండాలన్నారు. సరఫరాలో సమస్యలుంటే గుర్తించి ప్రతీ ఇంటికి తాగునీరు సరఫరా చేయాలన్నారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌లో భాగంగా తాగునీటి సమస్య తలెత్తకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ, పరిశీలన ముఖ్యమని, అర్బన్ వార్డుల్లో ఏ ఒక్క బోరు పని చేయకుండా ఉండరాదన్నారు. ప్రజలకు తాగునీరు అందేలా కృషి చేయాలని, సమ్మర్ ప్లాన్ ప్రకారం తాగునీటి పంపిణీ, సరఫరా, మరమ్మతుల వివరాలకు సంబంధించి ప్రతీ అంశాన్ని నమోదు చేసిరోజు వారి నివేదికలను సమర్పించాలన్నారు. సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, జడ్పీ సీఈవో శోభరాణి, డీపీవో ఆర్. సునంద, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

టీఏ, డీఏలు చెల్లించాలి

భువనగిరి టౌన్, ఏప్రిల్ 6: పదో తరగతి మూల్యాంకనంలో పాల్గొంటున్న స్పెషల్ అసిస్టెంట్లకు టీఏ, డీఏ ఇవ్వాలంటూ భువనగిరిలోని మూల్యాంక కేంద్రంలో శనివారం మధ్యాహ్న భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. నిబంధనల ప్రకారం మూల్యాంకన కేంద్రం నుంచి ఎనిమిది కిలో మీటర్ల పరిధిలోని వారిని మాత్రమే స్పెషల్ అసిస్టెంట్లుగా నియమించాలని, కానీ ఇందుకు విరుద్ధంగా జిల్లాలోని అన్ని మండలాలనుంచి స్పెషల్ అసిస్టెంట్లు విధులు నిర్వహిస్తున్నందున మిగతా ఉద్యోగుల మాదిరిగానే టీఏ, డీఏ ఇవ్వాలన్నారు. ఈమేరకు డీఈవో డాక్టర్ కె. నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు మెతుకు సైదులు, వనం వెంకటేశ్వర్లు, పెంటయ్య, కల్లూరి రమేష్, మమత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



- లోక్‌సభ ఎన్నికల్లో ఎజెండాగా మారిన అంశం
- ఉమ్మడి నల్లగొండ జిల్లాను కుదిపేస్తున్న కరువు
- పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తోన్న ప్రతిపక్షాలు
- పంట నష్టపరిహారమివ్వాలనే డిమాండ్లు
- పోటాపోటీ ప్రకటనలతో వేడెక్కిన రాజకీయం



కరువు చుట్టూ రాజకీయం

తెలంగాణ రాక ముందు.. తెలంగాణ వచ్చాక కరువుకు కేరాఫ్ అడ్రస్ ఏదైనా ఉందంటే అది ఉమ్మడి నల్లగొండ జిల్లానే అని చెబుతుంటారు. ఇలాంటి జిల్లా మళ్లీ కరువు రాజకీయాలకు కేంద్ర బిందువైంది. తలాపునే కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నా.. నల్లగొండ జిల్లాను ఎడారి చేశారంటూ తెలంగాణ రాక ముందు కేసీఆర్ కృష్ణా పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర చేశారు. మళ్లీ అదే కరువు పేరుతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని తుంగతుర్తిలో ఇటీవల పర్యటించి, ఎండిన పంట పొలాలను పరిశీలించారు. అయితే ఈ కరువుకు కారణం గత బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అంటూ కాంగ్రెస్ జిల్లా మంత్రులు ప్రకటిస్తున్నారు. దీంతో అటు అధికార పక్షం, ఇటు ప్రతిపక్ష పార్టీల ఆందోళనలు, దీక్షలతో జిల్లా అట్టుడికిపోతోంది.

- (ఆంధ్రజ్యోతిప్రతినిధి-నల్లగొండ)

లోక్‌సభ ఎన్నికల సమరం ఊపందుకుంటున్న వేళ ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కరువు ప్రధానాంశంగా మారింది. యాసంగిలో సాగునీరందక పంటలు ఎండిపోవడంతో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. భూగర్భజలాలు గణనీయంగా పడిపోవడంతో పండ్లతోటలు సైతం ఎండిపోతూ పంట కోల్పోయేలా ఉంది. నాగార్జున సాగర్ ఆయకట్టు కింద క్రాప్‌హాలిడే ప్రకటించినా రైతులు భూగర్భజలాల ఆధారంగా పంటలు సాగుచేయగా, నీరందక ఎండిపోయాయి. రైతాంగం కరువు దెబ్బతో అల్లాడుతున్న సమయంలోనే లోక్‌సభ ఎన్నికల హడావుడి మొదలవడంతో ప్రతిపక్షాలు కరువు అంశాన్నే ప్రధాన ఎజెండాగా ఉమ్మడి జిల్లాలో తెరమీదకు తెచ్చాయి. బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఎం ఉమ్మడి జిల్లాలో కరువు నివారణ చర్యలు డిమాండ్‌చేస్తూ ఆందోళనలకు దిగాయి. పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ఆదేశాలు లేకపోయినా, వ్యవసాయ, ప్రణాళిక శాఖల ద్వారా పంటల సాగు, దిగుబడలు వివరాలను నమోదు చేస్తూ, నష్టశాతాన్ని సైతం లెక్కించి నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కరువు ప్రభావం

ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నాగార్జునసాగర్, కాళేశ్వరం, ఎస్‌ఆర్‌ఎస్పీ కింద ఆయకట్టుకు నీరందించలేకపోవడం, భూగర్భజలాలు గణనీయంగా పడిపోవడంతో యాసంగి పంటలు ఎండిపోయాయి. ప్రధానంగా వరిసాగుపై కరువు ప్రభావం ఎక్కువగా పడింది. ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా సాగైన 10.41 లక్షల ఎకరాల వరిసాగులో దాదాపు సగంమేర పంట కోల్పోయినట్లు రైతులు చెబుతున్నారు. ప్రధానంగా నీరందకపోవడంతో పొట్ట దశలో, కంకిదశలో పైర్లు ఎండిపోయాయని దీంతో పెట్టుబడులు కూడా నష్టపోయామని రైతాంగం వాపోతోంది. వరి పైరుతో పాటు భూగర్భజలాల ఆధారంగా సాగయ్యే బత్తాయి, నిమ్మతోటలు ఉమ్మడి జిల్లాలో దాదాపు 85వేల ఎకరాల్లో ఉంటే, వాటికి కూడా నీటి ఎద్దడి నెలకొంది. తోటలను కాపాడుకునేందుకు రైతులు బోర్లమీద బోర్లు వేయడంతోపాటు, ట్యాంకర్ల ద్వారానూ నీటిని సరఫరా చేస్తున్నారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష బీఆర్‌ఎస్, బీజేపీ, సీపీఎం డిమాండ్ చేస్తున్నాయి.

కరువుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వ నిర్వాకమే కారణమంటోన్న కాంగ్రెస్

ఉమ్మడి జిల్లాలో కరువుకు బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనే కారణమని కాంగ్రెస్‌నేతలు ఎదురుదాడి చేస్తున్నారు. నాగార్జునసాగర్ కేఆర్‌ఎంబీ పరిధిలోకి వెళ్లడానికి తొలుత అంగీకరించిందే బీఆర్‌ఎస్ హయాంలోనే అని ఆరోపిస్తున్నారు. అదేవిధంగా నాగార్జునసాగర్ ఆయకట్టుకు బీఆర్‌ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే వానాకాలం, యాసంగి పంటలకు క్రాప్‌హాలిడే ప్రకటించారని,మూడు నెలలకే అన్నీ మర్చిపోయి, కరువుకు కాంగ్రెస్సే కారణమంటూ ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబడుతున్నారు. కాళేశ్వరం పనుల్లో నాణ్యత లోపించడం వల్లే పిల్లర్లు కొట్టుకుపోవడంతో, అక్కడ నీటివిడుదలకు ఆటంకం కలిగిందని, దీనికి కూడా బీఆర్‌ఎస్ నిర్వాకమే కారణమని కాంగ్రెస్ నేతలు బలంగా వాదిస్తున్నారు. కరువును రాజకీయం చేస్తోన్న బీఆర్‌ఎస్ నేతలు అందుకు కారణం వారి పరిపాలనేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచిస్తున్నారు.

జిల్లాలకు ఇన్‌చార్జిలుగా సీనియర్ ఐఏఎస్‌లు

లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో ప్రభుత్వం నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలుగానీ, ఉన్నతాధికారులు గానీ పంటల నష్టంపైనా, కరువుపైనా ఎలాంటి అధికారిక ప్రకటనలు చేయడంలేదు. అయితే తాగునీటి ఎద్దడి నెలకొనకుండా ఇప్పటికే సీనియర్ ఐఏఎస్ అధికారులను జిల్లాలకు ఇన్‌చార్జిలుగా నియమించడంతోపాటు, తాగునీటి సరఫరాకు ఉమ్మడి జిల్లాలో ప్రత్యేక నిధులు కేటాయించడంతోపాటు కార్యాచరణను అమల్లోకి తెచ్చారు. అదేవిధంగా పంట కోత నమూనాలు కూడా సేకరించి పంటల దిగుబడి వివరాలు, తగ్గిన దిగుబడుల వివరాలను సేకరిస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి వచ్చే నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం ద్వారా ప్రభుత్వం ఎప్పుడు సూచిస్తే అప్పుడు జిల్లాలో పరిస్థితిపై సమగ్ర నివేదికను అందించేందుకు వీలుగా వ్యవసాయ, ప్రణాళిక శాఖలు పంటల దిగుబడుల వివరాలను క్షేత్రస్థాయిలో సేకరిస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత, అవగాహనారాహిత్యం వల్లే కరువు ఏర్పడిందని, ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువంటూ ప్రతిపక్ష బీఆర్‌ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. మాజీ సీఎం కేసీఆర్ కరువు నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలో పర్యటించి ఎండిన పంటలను పరిశీలించారు. సూర్యాపేట, తుంగతుర్తి నియోజకవర్గాల్లో పర్యటించిన ఆయన ఎకరాకు రూ.25వేల పంట నష్టపరిహారమివ్వాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ల ద్వారా తక్షణం ఎండిన పంటల వివరాలను సేకరించి కరువు సహాయక చర్యలకు ప్రభుత్వం ఆదేశించాలని డిమాండ్‌చేశారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సైతం నల్లగొండలో నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న పండ్లతోటలను పరిశీలించి, పండ్లతోటల రైతులను పరామర్శించి, పంటనష్టపరిహారాన్ని డిమాండ్ చేశారు. తాజాగా శనివారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గకేంద్రాల్లో రైతుదీక్షలు కొనసాగించారు. మరోవైపు బీజేపీ సైతం ఉమ్మడి జిల్లాలో ఎండిన పంటలకు పంట నష్టపరిహారమివ్వాలని డిమాండ్ చేస్తోంది. ఆపార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం రైతు సత్యాగ్రహదీక్షలు నిర్వహించారు. సీపీఎం ఆధ్వర్యంలో ఇప్పటికే గ్రామాల్లో పర్యటించి పంటనష్ట పరిస్థితిని పరిశీలించారు. పలు గ్రామాల్లో సర్వేలు నిర్వహించి కరువును నిర్ధారించారు. పంటలు ఎండడంతోపాటు తాగునీటి ఎద్దడి ఏర్పడుతోందని ప్రభుత్వ అధికారయంత్రాంగం తక్షణం ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సీపీఎం డిమాండ్ చేస్తోంది. ఉమ్మడి జిల్లాలో ప్రతిపక్ష పార్టీలన్నీ వరుసగా కరువు, పంట నష్టంపై ఉద్యమిస్తుండడంతో కరువురాజకీయం ఎజెండాగా మారింది.

కరువుపై పోటాపోటీ కార్యక్రమాలు

రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలం

- కంచర్ల రామకృష్ణారెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి



దీక్షలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి టౌన్, ఏప్రిల్ 6: రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం భువనగిరిలో నిర్వహించిన నిరసన దీక్షలో వారు మాట్లాడారు. వరికి మద్దతు ధరతోపాటు బోనస్‌గా రూ.500 ఇస్తామని పేర్కొన్న ఎన్నికల వాగ్దానాన్ని వెంటనే నెరవేర్చాలని డిమాండ్‌చేశారు. ఎండిన ప్రతీ ఎకరానికి రూ.25వేలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. రైతు ప్రభుత్వంగా పేర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ రైతులను మోసం చేయడం మినహా మరేమీ చేయలేదన్నారు. అధికారం దూరమైనప్పటికీ ప్రతిపక్షంగా రైతుల పక్షాన బీఆర్‌ఎస్ నిరంతరం పోరాడుతుందన్నారు. రైతులకు ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే వరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్‌ఎస్ పోరాడుతుందన్నారు. కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, ఎనబోయిన ఆంజనేయులు, కొలుపుల అమరేందర్, డాక్టర్ జడల అమరేందర్, ఏవీ కిరణ్‌కుమార్ తదితరులున్నారు.

ఉత్తేజాన్ని నింపిన 'జనజాతర'

ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



జనజాతరకు తరలివెళ్లే ర్యాలీని ప్రారంభిస్తున్న బీర్ల

యాదగిరిగుట్ట రూరల్, ఏప్రిల్ 6: తుక్కుగూడ జనజాతర మహాసభ కార్యకర్తల్లో నూతన ఉత్తేజాన్ని నింపిందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. శనివారం గుట్టలో తుక్కుగూడ జనజాతర మహాసభకు బయలుదేరే ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 15 ఎంపీ సీట్లను గెలిపించడానికి జాతీయ నాయకులతోపాటు సీఎం జనజాతర సభను విజయవంతం చేశారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, రాష్ట్రనేత జనగాం ఉపేందర్‌రెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం, మండల, పట్టణ అధ్యక్షులు కానుగు బాలరాజ్‌గౌడ్, బందారపు భిక్షపతిగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు గుండ్లపల్లి వాణీభరత్‌గౌడ్, ముక్కెర్ల మల్లేశ్‌యాదవ్, బిట్టు సరోజహరీష్, గౌళికార్ అరుణారాజేష్, ఆలేరు ఎంపీపీ అశోక్, నాయకులు దుంబాల వెంకట్‌రెడ్డి, శిఖ ఉపేందర్‌గౌడ్, మహేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

నాలుగేళ్లలో రూ.1400 కోట్లు



నల్లగొండ, ఏప్రిల్ 6: ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లాభాల బాటలో పయనిస్తోంది. 103 ఏళ్ల బ్యాంకు చరిత్రలో అప్పటివరకు కేవలం రూ.900కోట్ల టర్నోవర్ తోనే ఉండగా ఈనాలుగేళ్లలో రూ.2300కోట్ల టర్నోవర్‌కు చేరింది. దాదాపు రూ.1400 కోట్ల ఆదాయాన్ని డీసీసీబీ సమకూర్చుకో గలిగింది. 2020 ఫిబ్రవరి 20న ఈ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన తర్వాత బ్యాంకును లాభాల దిశకు చేరుకునేలా నిర్ణయాలు తీసుకుందని చెప్పవచ్చు. ఎంసీ మీటింగ్‌లతోపాటు మహాజన సభలను నిర్వహిస్తూ అటూ సొసైటీ చైర్మన్లు, బ్యాంకుల సీఈవోలతో, డీసీసీబీ అధికారులు, ఉద్యోగులను సమన్వయం చేసుకుంటూ పాలకవర్గ డీసీసీబీని ముందుకు తీసుకుపోయింది. ప్రతీ ఏటా నిర్వహించిన మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆడిట్ చేయగా ఈ నాలుగో ఆడిట్‌లో బ్యాంకు అభివృద్ధిలో పయనిస్తున్న విషయాలను తాజాగా వెల్లడించారు. నల్లగొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలో మొత్తం 107 సొసైటీలు ఉన్నాయి. అదేవిధంగా బ్రాంచ్‌లను కూడా పెద్దఎత్తున విస్తరించారు. రైతులకు రుణాలు అధికంగా ఇవ్వడంతోపాటు రికవరీ కూడా అంతేవేగంగా చేస్తూ వచ్చారు. వాణిజ్య బ్యాంకుల కంటే అధికంగా రుణాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇక బంగారు రుణాలు కూడా పెద్దఎత్తున అందజేయడం, డిపాజిట్‌లను సమకూర్చుకోవడం ద్వారా లాభాలు వచ్చాయని చెప్పవచ్చు.

1.83 శాతానికి తగ్గిన నిరర్థక ఆస్తులు

డిపాజిట్లను గత నాలుగేళ్లలో రూ.370కోట్ల నుంచి రూ.674 కోట్ల వరకు డిపాజిట్‌లను తెచ్చుకోగలిగారు. అదేవిధంగా 2020లో 11శాతం ఉన్నఎన్‌పీఏ (నిరర్థక ఆస్తులు) ప్రస్తుతం 1.83శాతానికి చేరడంతో బ్యాంకు లాభాలను గడించింది. ఇక ప్రస్తుతానికి రూ.30.16కోట్ల గ్రాస్ ప్రాఫిట్ ఉండగా, ఈ ఆర్థిక సంవత్సరంలోనే రూ.22.42కోట్ల నెట్ ప్రాఫిట్‌కు చేరుకుంది. బ్రాంచ్ విస్తరణతోపాటు సొసైటీల బలోపేతం ఆధునికీకరణకు, రైతులకు సేవలను విస్తరించడంతో బ్యాంకులు పురోగతికి చేరుకున్నాయి. దీంతో ఎప్పటికప్పుడు ఉద్యోగులకు శిక్షణ ఇవ్వడం కూడా రైతులకు సేవలను సత్వరమే అందించడం, రుణాలను వాణిజ్య బాంకులకు అందిస్తుండటంతో లాభాలు పెరుగుతున్నాయని చెప్పవచ్చు. వాస్తవానికి అయితే రైతులకోసం, రైతుల ద్వారా ఏర్పడిన జిల్లా సహకార బ్యాంకు 103 ఏళ్ల చరిత్రలో పెద్దగా మార్పు సాధించలేకపోయింది. అయితే ఈ నాలుగేళ్లలో సంస్కరణల మూలంగా బ్యాంకు మహర్దకు చేరిందని అధికారులు పేర్కొంటున్నారు.

రైతుల్లో పెరిగిన అవగాహన

సహకార బ్యాంకుల్లో రుణాలు తీసుకున్న రైతుల్లో సైతం అవగాహన పెరిగిందని చెప్పవచ్చు. స్వల్పకాలిక రుణాలతోపాటు, దీర్ఘకాలిక రుణాలు, వ్యక్తిగత రుణాలు, బంగారం రుణాలు తీసుకున్న రైతులు సకాలంలో చెల్లిస్తుండటం విశేషం. వడ్డీ భారం పడకముందే రుణాలు తిరిగి చెల్లించి రెన్యూవల్ చేసుకుంటున్నారు. దాదాపు 95శాతం మేరకు రైతులు సకాలంలోనే చెల్లింపులు చేస్తున్నట్లు సమాచారం.

బ్యాంకు అభివృద్ధే లక్ష్యంగా పాలకవర్గం కృషి



ఉమ్మడి నల్లగొండ జిల్లావ్యాప్తంగా పీఏసీఎస్‌లు, బ్రాంచీలు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకులు లాభాల బాటలో తీసుకపోయే విధంగా తమ పాలకవర్గం కృషి చేస్తోంది. 103 ఏళ్లలో చేయలేని అభివృద్ధిని ఈ నాలుగేళ్లలో ఈ పాలకవర్గం చేయడం ఎంతో సంతోషకరమైన విషయం. ఆడిట్ బృందాలు ప్రతీ ఏటా నిర్వహిస్తున్న ఆడిట్ ద్వారా డీసీసీబీ ఎంత పెద్ద అభివృద్ధికి చేరుకుందనేది స్పష్టమయింది. నాలుగేళ్ల క్రితం రూ.900కోట్లు మాత్రమే టర్నోవర్ ఉంటే తమ పాలకవర్గం బాధ్యతలు చేపట్టాక రూ.2300కోట్ల మేరకు టర్నోవర్ చేరుకోవడంతో డీసీసీబీకి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు లభించింది.

- గొంగిడి మహేందర్‌రెడ్డి, డీసీసీబీ చైర్మన్ నల్లగొండ

ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలి

జిల్లా అదనపు మొదటి న్యాయమూర్తి మారుతిదేవి

బీబీనగర్, ఏప్రిల్6: ప్రతీ ఒక్కరు ఆరోగ్యంపై అవగాహన పెంచుకోవాలని జిల్లా అదనపు మొదటి న్యాయమూర్తి కె.మారుతిదేవి అన్నారు. శనివారం బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడెం గ్రామంలో జిల్లా న్యాయసేవాధి కార సంస్థ, రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన ప్రజాఆరోగ్య సమస్యలు పరిష్కారాలు, చికిత్స కోసం వైద్యం అవగాహన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ఈ విషయాన్ని అందరూ గమనించి, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

మేనేజర్లు కావలెను

జగ్గయ్యపేట - నందిగామ మధ్యలో గల ప్రముఖ కంపెనీలో పని చేయుటకు క్రింద తెలిపినవారు కావలెను

1) జూనియర్ అకౌంట్స్ మేనేజర్-2 : (5నుండి10 సంవత్సరాలు మాన్యుఫ్యాక్చర్ రంగంలో అనుభవం ఉండవలెను) Quly :M.Com, B.Com (Tallyprime లో అవగాహన ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును)

2) Purchase మేనేజర్-3 : (5నుండి10సంవత్సరాలు మాన్యుఫ్యాక్చర్ రంగంలో అనుభవం ఉండవలెను.), Quly: Any Degree (English, Hindi, భాషలలో ప్రావీణ్యం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును)

ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఆసక్తి గలవారు మీ పూర్తి బయోడేటాను క్రింద ఫోన్ నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపగలరు

W/P నెం: 99512 30888

SUMMER FAMILY ENTERTAINER నేడే చూడండి



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.30,6.00,9.30

SVC ఈశ్వర్ 70ఎంఎం - అత్తాపూర్ 11.00,2.30,6.00,9.30	SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.30,2.30,6.30,9.30
SVC సంగీత 70ఎంఎం - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.15	SVC శివశక్తి 70ఎంఎం ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	శ్రీసాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,9.30

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.00,8.00,8.00,8.00,8.00,11.00, 11.45,12.45,2.00,2.45,3.45, 5.00,7.35,8.00,10.35,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 9.15,9.35,10.15,12.30,12.50, 3.45,4.05,7.00,7.20,10.15,10.35
ఐనాక్స్ జిఎస్ఎమ్ - మదీనగూడ 9.00,9.20,11.45,12.25,12.45,3.10, 3.50,4.10,6.35,7.15,7.35,10.40,11.00
నెక్లెస్ సత్య - కవాడిగూడ 9.20,10.00,11.40,12.45,1.25, 4.10,7.00,7.35,10.30,11.00
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినిమాస్ - బాలానగర్ 9.40,1.00,2.00,4.20,7.40,11.00
సినిమాస్ - చందానగర్ 9.40,1.00,4.20,7.40,11.00
సినీటౌన్ - మియాపూర్

'మోదీ మళ్లీ వస్తే ఉపాధి హామీ, ప్రజాపంపిణీ వ్యవస్థ ఎత్తేస్తారు'

చిట్యాల రూరల్, ఫిబ్రవరి 6: కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారం చేపడితే ఉపాధిహామీ పథకం, ప్రజాపంపిణీ వ్యవస్థను ఎత్తేస్తారని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి అయిలయ్య ఆరోపించారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి, ఆరెగూడెంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆరోపించారు.

ఈనెల 11న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35ఎంఎం- ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీటౌన్ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 సోమ - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	స్పైమాల్ - సనత్‌నగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	టివోలి - సికింద్రాబాద్
నెక్లెస్ సత్య - కవాడిగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	షా షహెన్‌షా - చింతల్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
మంత్రామాల్- అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
సుధా - శాలిబండ	జె.పి.సినిమాస్ - చందానగర్
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మరియు మీ అభిమాన థియేటర్లలో

A NEW AGE CRIME COMEDY నేడే చూడండి



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00am | తాళ్లూరి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30am	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 2.40pm
సత్యం - అమీర్‌పేట్ 4.15pm	ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.20,10.30	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05,10.05	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.45am
ఆర్.కె. - బంజారాహిల్స్ 5.35pm	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 7.30pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.15,4.50	ఏషియన్ రాధిక - కాప్రా 7.30pm
గలేరియా - పంజాగుట్ట 10.35,8.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.30am
ఐకాన్ - హైటెక్‌సిటీ 1.55,8.05	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.30pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.40,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.00,8.00
పివిఆర్ - ముసారాంబాగ్ 11.05,4.50	సినిమాస్ - బాలానగర్ 1.00,8.00
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 5.15pm	సినిమాస్ - చందానగర్ 1.00,8.00
ఆట్రియమ్ - గచ్చిబౌలి 1.55,8.05	సినీటౌన్ - మియాపూర్ 5.35pm
ఎస్2 సోమ - మల్లాపూర్ 5.15pm	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 5.35pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జీపిఆర్ - కూకట్‌పల్లి 10.45am
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట 4.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్ఎల్ఎన్ - గచ్చిబౌలి 1.30pm
నెక్లెస్ సత్య - కవాడిగూడ	స్పైమాల్ - సనత్‌నగర్ 4.30pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.15pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 9.15pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్- అత్తాపూర్ 5.10pm	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ 8.00pm	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 5.00pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.20pm

ఎస్2 - వరంగల్	గోల్డ్ - మంచిర్యాల	నటరాజ్ - నిజామాబాద్	శ్రీరామ ఎ/సి - జగిత్యాల
శ్రీదేవి - హన్మకొండ	మల్టీప్లెక్స్ - గద్వాల్	జెఆర్‌మాల్ - ఆర్మూర్	శాంతమహల్ - తాండూర్
శ్రీనివాస 70 - ఖమ్మం	శ్రీనివాస ఎ/సి - మిర్యాలగూడ	తిరుమల - మహబూబ్‌నగర్	శ్రీనివాస 70 - సిద్దిపేట
శ్రీనివాస - కరీంనగర్	గీతా - నిజామాబాద్	GHR సినిమా - కోదాడ	ఊర్వశి - గోదావరిఖని
శివ 70 - కరీంనగర్	వేణు - నిజామాబాద్	తిరుమల - సూర్యాపేట	విశ్వరూప - కొత్తగూడెం
			మిరాజ్ సినిమాస్ - రాయచూర్

GLOBAL CINEMAS RELEASE

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఏషియన్ రాధిక - కాప్రా
గలేరియా - పంజాగుట్ట	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఆట్రియమ్ - గచ్చిబౌలి	సినీటౌన్ - మియాపూర్
ఎస్2 సోమ - మల్లాపూర్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎం.పి మాల్ - కాచిగూడ	మూవీటైమ్ - అమీర్‌పేట్
జిఎస్ఎమ్ - మదీనగూడ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
నెక్లెస్ సత్య - కవాడిగూడ	స్పైమాల్ - సనత్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	టివోలి - సికింద్రాబాద్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మంత్రామాల్- అత్తాపూర్	షా షహెన్‌షా - చింతల్
సుధా - శాలిబండ	మూవీమ్యాక్స్ - మౌలాలి
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	జె.పి.సినిమాస్ - చందానగర్

మరియు మీ అభిమాన థియేటర్లలో

GLOBAL CINEMAS RELEASE

ADVENTUROUS BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

MYTHRI THEATRES జగదాంబ 70- ఘట్‌కేసర్ 11.30,2.30,6.30,9.30
First Air Conditioned theatre with Dolby atmos in hyderabad (Single Screen)

రాజధాని 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	ఇంద్ర పద్మావతి 70- కాచిగూడ 9.15 pm
సినీటౌన్ ఇంద్ర నాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.15,9.15	అంజలి 70 ఎ/సి - సికింద్రాబాద్
	కుమార్ 70 ఎ/సి - కాచిగూడ

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,3.50,8.40	ఎం.పి మాల్ - కాచిగూడ 11.15,7.15	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 11.00,1.50,7.45,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.30,4.25,7.20,10.20	జిఎస్ఎమ్ - మదీనగూడ 11.20,8.00,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.30,7.50,10.50	నెక్లెస్ సత్య - కవాడిగూడ 1.35,7.55,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.00,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.30,2.30,8.05,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,5.00,10.40	సినిమాస్ - బాలానగర్ 11.00,7.50,10.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 2.35,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.10,8.20,11.20	సినిమాస్ - చందానగర్ 11.00,7.50,10.40
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.25,8.00,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	సినీటౌన్ - మియాపూర్ 2.35,11.00
		రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఐకాన్ - హైటెక్‌సిటీ 2.10,7.50,10.50	సుధా - శాలిబండ 2.10,8.20,11.10	మూవీటైమ్ - అమీర్‌పేట 7.15 pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 11.05,7.50,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.20,7.45,10.35	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 1.45,7.45
పివిఆర్ - ముసారాంబాగ్ 11.15,8.00,11.00	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,4.25,7.30,10.20	స్పైమాల్ - సనత్‌నగర్ 7.45 pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.50,4.40,10.30	సినీమార్ట్ - ఆర్.సి.పురం 11.00,4.35,7.30,10.40	టివోలి - సికింద్రాబాద్ 12.00,8.00
ఆట్రియమ్ - గచ్చిబౌలి 2.25,7.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 11.00,4.35,7.40,10.30	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.15,2.30,6.30,9.30
ఎస్2 సోమ - మల్లాపూర్ 10.50,4.40,10.30	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.05,4.35,7.25,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.45,7.30,10.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 11.15,7.35,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 4.25,10.30	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.15,7.45
		జె.పి.సినిమాస్ - చందానగర్ 11.05,1.40,7.35,10.35

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



ఆర్తి 70ఎంఎం ఎ/సి - సంఘీనగర్

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	జిఎస్ఎమ్ - మదీనగూడ
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఆట్రియమ్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
గలేరియా - పంజాగుట్ట	ఎస్2 సోమ - మల్లాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఐకాన్ - హైటెక్‌సిటీ	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్

				పాలిపార 70 - జమ్మికుంట

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659

సందీప్ కిషన్, లావణ్య త్రిపాఠి, జాకీష్రాఫ్ నటించిన సైన్స్ ఫిక్షన్ చిత్రం

IN CINEMAS NOW
నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

మెగా 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	తాళ్లూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.15,6.15,9.25
ఏసియన్ సత్యం - అమీర్‌పేట్ 1.20pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25pm
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 1.15pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40pm	జిఎస్ఎమ్ - మదీనగూడ 2.15pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 2.25pm	శాలినిశివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00pm
గలేరియా - పంజాగుట్ట 2.45pm	సినిమాస్ - బాలానగర్ 1.40pm
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 7.20pm	సినిమాస్ - చందానగర్ 2.00pm
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.30am	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 4.30pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.30pm	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00am

ఎస్2 - వరంగల్	పివిఆర్ - ఆర్మూరు	దర్శన్ 70 - కామారెడ్డి
కెపిఎస్ - ఖమ్మం	తిరుమల - మహబూబ్‌నగర్	ఊర్వశి - గోదావరిఖని
తిరుమల 70 - కరీంనగర్	శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్	శ్రీరామ 70 - జగిత్యాల
నటరాజ్ - నిజామాబాద్	జెమిని - మంచిర్యాల	అలంకార్ 70 - సూర్యపేట్
గీతా - నిజామాబాద్	సినిమాస్ - గద్వాల్	విష్ణురాం సినిమాస్ - కోదాడ
వేణు - నిజామాబాద్	విబ్రోస్ సినీప్లెక్స్ - మిర్యాలగూడ	

SBK FILMS - 9849761038/9652052424

విజయవంతమైన 2వ వారం




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.15,2.30,6.00,9.15

SVC శ్రీలక్ష్మిఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30	విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30	కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.00,1.30,4.00,6.30,9.00,11.30	జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,11.05,1.00,2.05, 4.00,7.00,8.00,10.00	సినిమాస్ - బాలానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.55,1.40,4.10,7.55,10.45	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.05,1.05,4.05,4.50,7.50,10.50	సినిమాస్ - చందానగర్ 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,1.00,4.25,7.25,10.25	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.15,1.15,4.15,4.50,7.50,10.50	సినీటౌన్ - మియాపూర్ 10.05,1.05,4.45,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.30,11.00,2.00,5.00,8.00,11.00	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.40,2.00,8.10,11.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.10,1.00,4.45,7.20,10.30
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జీపిఆర్ మాల్ - కూకట్‌పల్లి

పంటకు ప్రాణం పోసేందుకు..





కాల్వలో వేసిన పైపులు




కాల్వ గట్టుపై ఏర్పాటు చేసిన మీటర్లు

కరువు విలయతాండవం చేస్తున్న వేళ కర్షకుడికి కంటిమీద కునుకు లేకుండా అయ్యింది. సకాలంలో వర్షాల్లేక, రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో పంటలు ఎండిపోతున్నాయి. పచ్చని పొలాల్లో జలసిరులు కరువై నెర్రెలుబారాయి. ఇలాంటి తరుణంలో ఉన్న కొద్దిపాటి నీటిని పంట చేలకు తరలించేందుకు రైతన్న తీరొక్క ఉపాయం చేస్తున్నాడు. ఇందులో భాగంగానే నల్లగొండ మండల పరిధిలోని దండంపల్లి సమీపంలోని కాల్వలో మోటారు వేసి, నీటిని పంట పొలాలకు తరలించే ప్రయత్నం చేస్తున్నారు.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నల్లగొండ

ప్రకృతి వైపరీత్యానికి..





మృత్యువాత పడిన చేపలు

ప్రకృతి వైపరీత్యానికి పశుపక్ష్యాదులు, జలచరాలు పిట్టల్లా రాలుతున్నాయి. చెరువులు, కుంటలు అడుగంటడంతో నీరు లేక చేపలు మృత్యువాత పడుతున్నాయి. నల్లగొండ జిల్లాకేంద్రం సమీపంలోని వల్లభవరావు చెరువులో చేపలు మృత్యువాతపడగా, వాటిని తినేందుకు కొంగలు ఎగబడ్డాయి.

బాణసంచా తయారీ
కేంద్రంలో పేలుడు
ముగ్గురికి గాయాలు

చిట్యాల, ఏప్రిల్ 6: ఎలాంటి అనుమతులు లేకుండా బాణసంచా తయారు చేస్తున్న ఓ ఇంటిలో పేలుడు సంభవించడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. శనివారం నల్లగొండ జిల్లా చిట్యాల మునిసిపాలిటీలోని సంతోషనగర్‌లో ఈ సంఘటన జరిగింది. ఎస్‌ఐ సైదాబాబు తెలిపిన సమాచారం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఏపీ రాష్ట్రం గుంటూరుకు చెందిన కోటేశ్వరరావు చిట్యాలలోని సంతోష్‌నగర్‌లో మేకల యాదయ్య ఇంటిని అద్దెకు తీసుకుని కొంతకాలంగా బాణసంచా(ఉల్లిగడ్డ బాంబులు) తయారు చేయించి గుంటూరుకు సరఫరా చేస్తున్నాడు. స్థానికంగా కొంతమంది మహిళలు అందులో పనిచేస్తున్నారు.శనివారం ఉదయం 11గంటల సమయంలో బాణసంచా తయారు చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో బాణసంచా తయారీ కేంద్రం నిర్వాహకుడు కోటేశ్వరరావు ఎడమచేయి మోచే తివరకు పూర్తిగా తెగిపడింది. అక్కడ పనిచేస్తున్న వనిపాకల గ్రామానికి చెందిన గుడిసె శాంతి, బాణోతు సైదమ్మలకు గాయాలయ్యాయి. కొంగర శ్రావణి, కర్రె కవిత ఇంటి బయట ఉండటంతో వారికి ఎలాంటి గాయాలు కాలేదు. పేలుడు ధాటికి ఇంటి తలుపులు విరిగి బయటకు వచ్చాయి. పెద్దశబ్దంతో ఉలిక్కిపడిన స్థానికులు అప్రమత్తమై పోలీసులకు సమాచారమిచ్చారు. సంఘటనా స్థలాన్ని నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి, తహసీల్దార్ కృష్ణ, సీఐ నాగరాజు, ఎస్‌ఐ సైదాబాబు పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, క్లూస్ టీం,బాంబ్ డిస్పోజబుల్ బృందాలు పరిశీలించాయి.గాయపడిన వారిని చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేనిఆసుపత్రికి తరలించారు. ఈఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐసైదాబాబు తెలిపారు.

ఇళ్ల మధ్యే తయారు చేస్తున్నా...

సంతోష్‌నగర్‌లో ఇళ్ల మధ్యే ఎలాంటి అనుమతులు లేకుండా ప్రమాదకరంగా బాణసంచా తయారు చేస్తున్నా ఎవరూ పోలీసులకు ఫిర్యాదు చేయలేదు. అంతేకాకుండా తయారీ కేంద్రంలో ఇటీవల చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరిగినట్లు తెలిసింది.

అమ్మ ఆదర్శం

పల్లెలే దేశానికి పట్టుగొమ్మలన్న మహాత్ముడి మాటల ఆలోచనలను నిజం చేయడంలో ప్రభుత్వ పాఠశాలల పాత్ర కీలకమని ప్రభుత్వం గుర్తించింది.ఇందుకోసం 'అమ్మ ఆదర్శ' కమిటీలను ఏర్పాటు చేసింది. తల్లి సంరక్షణలో ఇల్లు ఎంత పకడ్బందీగా, పటిష్ఠంగా ముందుకు సాగుతుందో, అదే రీతిలో పాఠశాలల మనుగడ కూడా సాగాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పల్లె బడుల నిర్వహణ బాధ్యతలను మహిళలకు అప్పగించింది. ఇక నుంచి పాఠశాలల్లో మెరుగైన వసతులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, చిన్నారులకు తాగునీరు అందించే చర్యలకు అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

- మోత్కూరు

- ఇక తల్లులకే పాఠశాలల బాధ్యత
- ఎస్‌ఎంసీల స్థానంలో మహిళా సంఘాల వీవోలు
- పూర్తయిన ప్రక్రియ
- ఉమ్మడి జిల్లాలో 3143 సంఘాలు



ప్రభుత్వ పాఠశాలల పర్యవేక్షణ బాధ్యత ఎస్‌ఎంసీలకు బదులుగా మహిళా సంఘాలకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. మహిళా సంఘాలకు బాధ్యతలు అప్పగించడం వల్ల బడులు మరింత బాగుపడటంతోపాటు సంఘాల్లోని మహిళలకు పని కల్పించనట్లవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఎస్‌ఎంసీ ఎన్నికలకు ఫిబ్రవరిలో తేదీలు కూడా ప్రకటించి, ఎన్నిక ప్రక్రియను నిలిపివేసి మహిళా సంఘాలకు అప్పగించాలన్న నిర్ణయం తీసుకుంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో 'అమ్మ ఆదర్శ కమిటీ'లు ఏర్పాటయ్యాయి.

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,143 పాఠశాలలు

ఉమ్మడి జిల్లాలో 3,143 పాఠశాలలున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో 481 ప్రాథమిక, 68 ప్రాథమికోన్నత, 163 ఉన్నత పాఠశాలలున్నాయి. సూర్యాపేట జిల్లాలో 690 ప్రాథమిక, 78 ప్రాథమికోన్నత, 182ఉన్నత, నల్లగొండ జిల్లాలో 1126 ప్రాథమిక, 126 ప్రాథమికోన్నత, 229 ఉన్నత పాఠశాలలున్నాయి.

పాఠశాల పేరుతో కొత్త ఖాతాలు

గతంలో ఎస్‌ఎంసీ చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జాయింట్ సంతకాలతో బ్యాంకులో పాఠశాల ఖాతా ఉండేది. వాటి స్థానంలో 'అమ్మ ఆదర్శ' కమిటీల నుంచి ఎంపికైన చైర్మన్, హెచ్‌ఎం కలిసి బ్యాంకుల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ పేరున కొత్త ఖాతాలు తెరిచారు. ఇక పాఠశాల అభివృద్ధి నిధులు ఆ ఖాతాలోనే జమవుతాయి. ఇద్దరికీ చెక్ పవర్ ఉంటుంది. ఆర్థిక లావాదేవీలు, అభివృద్ధి పనుల మంజూరుకు పాఠశాల కమిటీ తీర్మానం చేయాలి. తీర్మానాలు చేయడానికి 50 శాతం కమిటీ సభ్యులు హాజరుకావాలి.

కమిటీల విధులు, బాధ్యతలు

అమ్మఆదర్శ కమిటీలు పాఠశాలల నిర్వహణలో పాలుపంచుకోనున్నాయి. పాఠశాలలను బలోపేతం చేయడం, తాగునీటి సౌకర్యాలు, పాఠశాలల మరమ్మతులు, మరుగుదొడ్ల సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, సోలార్ ప్యానెళ్ల ఏర్పాటు, విద్యార్థులకు యూనిఫాం తయారీ తదితర అంశాలు ఈ కమిటీలు చేపట్టాల్సి ఉంటుంది. మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాలల నిర్వహణ, విద్యార్థుల హాజరు శాతం పెరిగేలా పర్యవేక్షణ చేయాల్సి ఉంటుంది.

కమిటీల నిర్మాణం ఇలా..

ఆయా గ్రామ, పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు (వీవో) పాఠశాల కమిటీకి చైర్మన్‌గా, హెచ్‌ఎం కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. ప్రతీ తరగతికి ముగ్గురిని కమిటీ సభ్యులుగా ఎన్నుకుంటారు. వీరురెండేళ్ల పదవిలో కొనసాగుతారు. వీరు స్వయం సహాయక సంఘం (ఎస్‌హెచ్‌జీ) సభ్యులై ఉండాలి. ఈ ముగ్గురిలో ఒకరు ఎస్సీ లేదా ఎస్టీ ఉండాలి. గ్రామంలో ఒకే వీవో ఉండి పాఠశాలలు ఎక్కువగా ఉన్నట్లయితే అన్ని పాఠశాలలకు ఆమే చైర్‌పర్సన్‌గా ఉంటారు. ఎక్కువ మంది వీవోలు ఉండి, ఒకే పాఠశాలల ఉంటే రొటేషన్ పద్ధతిలో చైర్‌పర్సన్‌గా ఉంటారు.

రూ.25వేల వరకు టెండర్లు లేకుండా పనులు

పాఠశాలల్లో చేపట్టే అభివృద్ధి పనులు రూ.25వేలలోపు టెండర్లు లేకుండా చేసే అవకాశం కల్పించారు.అంతకు మించిన పనులు ఉంటే, టెక్నికల్ కమిటీలు జిల్లా సమాఖ్యల ద్వారా పాలనాధికారులకు నివేదిస్తాయి. ఏఈ, డీఈ పనుల రికార్డులు ఎంబీలో నమోదు చేస్తారు. రూ.లక్ష దాటితే కలెక్టర్ల పర్యవేక్షణలో బిల్లు చెల్లిస్తారు. పనులు పూర్తయ్యాయని హెచ్‌ఎం ధ్రువీకరించిన తర్వాతే బిల్లులు చెల్లిస్తారు.

ఉపాధి హామీ పథకం నిధులు, ప్రత్యేకాభివృద్ధి నిధులతో ఇతర ప్రభుత్వ సంస్థలు ఇచ్చే నిధులతో పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపడతారు. నిర్వహణ, పర్యవేక్షణ కోసం ఆయా పనుల విలువలో మూడుశాతం నిధులను సర్వీస్ చార్జీల కింద కమిటీలకు చెల్లిస్తారు.

మహిళా సంఘాలకు అవకాశం ఇవ్వడం హర్షణీయం



పాఠశాలల నిర్వహణలో పాలుపంచుకునే అవకాశం మహిళా సంఘాలకు ఇవ్వడం హర్షణీయం. నేను మోత్కూరు జడ్పీ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్‌పర్సన్‌గా నియమితులయ్యాను. పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించేందుకు, సరైన పర్యవేక్షణ, విద్యార్థుల హాజరుశాతం పెంచేందుకు కృషి చేస్తా.

- దబ్బెటి శైలజ, మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ, చైర్‌పర్సన్

పురుగుల మందు కలిపిన నీరు తాగి
11 ఆవులు మృతి



విషతుల్యమైన నీరు తాగి మృతి చెందిన ఆవులు

చందంపేట, ఏప్రిల్ 6: పురుగుల మందు కలిపిన నీరు తాగి 11 ఆవులు మృతి చెందాయి. నల్లగొండ జిల్లా నేరేడుగొమ్ము మండలం బచ్చాపురంలో శనివారం ఈ సంఘటన జరిగింది. చందంపేట ఎస్‌ఐ, నేరేడుగొమ్ము ఇన్‌చార్జి ఎస్‌ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం... బచ్చాపురం గ్రామానికి చెందిన రైతులు కేతావత్ వెంకట్రాం, మోతీలాల్, మోహన్, కిషన్,హరియాలు తమకు చెందిన 11ఆవులను శనివారం ఉదయం గ్రామ శివారులో మేతకు వదిలివెళ్లారు. మధ్యాహ్న సమయంలో స్థానికంగా ఉన్న ఓ తోటలో ఆవులు మృత్యువాత పడినట్లు స్థానికులు సమాచారం ఇవ్వటంతో రైతులు అక్కడికి వెళ్లారు. కేతావత్ సతీష్‌కు చెందిన ఆయిల్‌పాం తోటలో పురుగుల మందు పిచికారీ చేయడానికి సిద్ధంగా ఉంచిన డ్రమ్ములోని నీటిని తాగి మృతిచెందినట్లు గుర్తించారు. డ్రమ్ములో పురుగుల మందు కలిపి ఆవుల మృతికి కారకుడైన తోట యజమాని సతీష్‌పై చర్య తీసుకువాలని బాధిత రైతులు నేరేడుగొమ్ము పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఒక్కో ఆవు విలువ రూ.20వేల నుంచి 50వేల వరకు ఉంటుందని, తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ ఘటనపై తోట యజమాని కేతావత్ సతీష్ మాట్లాడుతూ ఈ ఘటనకు తాను కారణం కాదని, తాము చెట్టు కింద ఉంచిన డ్రమ్ములో నీటిని తాగి మృతి చెందాయన్నారు. ఆవులను పంచనామా కోసం పశువైద్యశాలకు తరలించగా, ప్రాథమిక సమాచారం మేరకు ఆవులు విషపు నీరు తాగి మృతిచెందినట్లు పశువైద్యాధికారి రవి తెలిపారు. పోస్టుమార్టం నివేదిక అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామని ఎస్‌ఐ సతీష్ తెలిపారు.

రూ.1.93కోట్ల విలువైన గంజాయి దహనం

» నల్లగొండ జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆధ్వర్యంలో నిర్వహణ » డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చేందుకు కృషి



నార్కట్‌పల్లి మండలంలోని గుమ్మలబావి శివారులో గంజాయిని కాల్చివేస్తున్న ఎస్పీ చందనాదీప్తి

నార్కట్‌పల్లి, ఏప్రిల్ 6: నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలో మూడేళ్ల వ్యవధిలో 26 కేసుల్లో స్వాధీనం చేసుకున్న రూ.1.93 కోట్ల విలువైన గంజాయి నిల్వలను పోలీసులు దహనం చేశారు. నల్లగొండ జిల్లా నార్కట్‌పల్లి మండలం గుమ్మలబావి శివారులోని 12వ బెటాలియన్‌కు చెందిన పోలీస్ ఫైరింగ్ రేంజ్ స్థలంలో సుమారు రూ.1.93 కోట్ల విలువైన 1,379 కిలోల గంజాయి నిల్వలను కోర్టు ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాల జిల్లా నిర్వీర్య కమిటీ ఆధ్వర్యంలో శనివారం దహనం చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో నల్లగొండ జిల్లా ఎస్పీ చందనాదీప్తి మాట్లాడుతూ గంజాయి, మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. ఇందులో భాగంగానే సబ్ డివిజన్ పరిధిలో మూడేళ్ల వ్యవధిలో మొత్తం 26 కేసులకు సంబంధించి స్వాధీనం చేసుకున్న గంజాయి నిల్వలను దహనం చేశామన్నారు. జిల్లాలో గంజాయి సాగు లేకున్నా ఇతర రాష్ట్రాల నుంచి జిల్లా పరిధిలోని జాతీయ రహదారి మీదుగా రవాణా చేస్తుండటంతో నిఘా పెట్టి పట్టుకున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాలు, గంజాయిని రవాణా చేసినా, విక్రయించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని ఎస్పీ హెచ్చరించారు. డ్రగ్స్ నియంత్రణ, ఎన్‌డీపీఎస్ యాక్టుపై పోలీసులకు శిక్షణ ఇస్తున్నట్లు ఆమె తెలిపారు. గంజాయి నిల్వలను నిర్వీర్యం చేసే ప్రక్రియను విజయవంతంగా చేసిన డీసీఆర్‌బీ ఇన్‌స్పెక్టర్ సైదులును ఎస్పీ చందనా దీప్తి అభినందించారు. ఈ కార్యక్రమంలో నార్కట్‌పల్లి సీఐ నాగరాజు, ఎస్‌ఐ అంతిరెడ్డితో పాటు సబ్ డివిజన్ పరిధిలోని సీఐ, ఎస్‌ఐలు పాల్గొన్నారు. విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పీ రాములునాయక్, డీఎస్పీ శివరాంరెడ్డి పాల్గొన్నారు.

యాదగిరిక్షేత్రంలో
శాస్త్రోక్తంగా నిత్య పూజలు



భువనగిరిఅర్బన్, ఏప్రిల్ 6:యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శనివారం పూజల సందడి నెలకొంది. ఇష్టదైవాల దర్శనార్థం భక్తజనులు సాధారణ సంఖ్యలో ఇక్కడకు తరలివచ్చారు. సుప్రభాత సేవతో స్వయంభువులను మేల్కొలిపిన ఆచార్యులు పం చామృతాలతో అభిషేకించి తులసీ దళాలతో అర్చించారు. ప్రాకార మండపంలో సుదర్శన హోమం, నిత్య కల్యాణోత్సవం ఆగమశాస్త్రరీతిలో వైభవంగా చేపట్టారు. తీర్థజనులతో కొండపైన ఉభయ దర్శన క్యూలైన్లు, ప్రధానాలయం, ప్రసాద విక్రయశాల, తిరువీధులు, ఘాట్‌రోడ్డుతో పాటు కొండకింద కల్యాణ కట్టా, లక్ష్మీపుష్కరిణీ తదితర ప్రాంతాలు భక్తులు సాధారణంగానే ఉన్నారు. 43.8డిగ్రీల ఎండ తీవ్రతకు తట్టుకోలేక కొండపైన భక్తులు తిరగలేకపోయారు. కేవలం ఉత్తర భాగంలో ఇటీవల ఏర్పాటు చేసిన షెడ్ నీడలో సేద తీరారు. శివాలయంలో పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి వారికి మహామండపంలో స్ఫటికమూర్తులకు నిత్యారాధనలు, యాగశాలలో నిత్య రుద్రహవన పూజలు శైవాగమ పద్ధతిలో కొనసాగాయి. ఆలయ ఖజానాకు వివిధ విభాగాల ద్వారా రూ. 27,79,764 ఆదాయం సమకూరినట్లు ఈవో ఏ.భాస్కర్‌రావు తెలిపారు.

చైన్‌స్నాచర్‌ను ఎదిరించిన మహిళ

» పలువురి ఇళ్లలోకి వెళ్లిన ఆగంతకుడు » సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో ఘటన

నేరేడుచర్ల, ఏప్రిల్ 6: చైన్ స్నాచింగ్ చేసేందుకు ఇంట్లోకి ప్రవేశించిన ఓ ఆగంతకుడిని ఆ ఇంటి యజమానురాలు ఎదిరించింది. ఆ ఆగంతకుడిపై ఆమె దాడి చేయడంతో పాటు కేకలు వేయగా ఇంటి చుట్టుపక్కలవారు రావడంతో ఆ ఆగంతకుడు పరారయ్యాడు. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలోని విద్యానగర్‌లో శనివారం ఈ ఘటన జరిగింది. స్థానికులు, నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. విద్యానగర్‌కు చెందిన వేద పండితుడు ఇరువంటి శ్రీపాదశర్మ ఉదయం స్థానికంగా ఉన్న దేవాలయంలో పూజలు నిర్వహించడానికి వెళ్లాడు. ఉదయం 11గంటల సమయంలో శ్రీపాదశర్మ భార్య అరవిందసాయి ఇంట్లో ఉండగా ఓ గుర్తుతెలియని వ్యక్తి వచ్చి, తనకు చెవుడు అంటూ సైగలు చేసి, కాగితంపై రాసుకువచ్చిన ఓ చీటీని చూపే ప్రయత్నం చేశాడు. తన భర్త పూజారి కావడంతో జాతకం కోసం వచ్చి ఉంటాడనుకున్న అరవిందసాయి, తలుపు తీసి నీవు ఎవరు? అని ప్రశ్నించగా .. ఏదో మాట్లాడాడు. 'నీకు మాటలు వచ్చు- చెవుడంటూ నటిస్తూ ఎందుకు లోపలికి వస్తున్నావ్?' అని ప్రశ్నించగా, అతడు గేటు వద్దకు వెళ్లాడు. బయటికి వెళ్లమని అరవిందసాయి అంటుండగానే, ఒక్క ఉదుటన మీదకు వచ్చి చైన్‌స్నాచింగ్ చేసేందుకు యత్నించాడు. అరవిందసాయి అక్కడే ఉన్న ఫైబర్ స్టూల్‌ను తీసుకుని పెద్దగా అరుస్తూ అతడిపై దాడి చేసింది. అరవిందసాయి కేకలకు ఇంటి చుట్టుపక్కల మహిళలు రావడంతో గుర్తు తెలియని వ్యక్తి పరారయ్యాడు. ఇంటికి వచ్చిన వ్యక్తి నీలి రంగు చొక్కా, కళ్ల జోడు ధరించి ఎత్తుగా ఉన్నాడని తెలిపారు. నేరేడుచర్లలో మరికొందరి ఇళ్లలోకి కూడా ఆ ఆగంతకుడు వెళ్లగా, మహిళలు తలుపులు తీయకుండానే బెదిరించడంతో వెళ్లిపోయాడు. విద్యానగర్‌లోని కట్టా లచ్చిరెడ్డి ఇంట్లోకి వెళ్లి, ఎంతకూ బయటికి వెళ్లలేదు. అదే సమయంలో ఇంటికి వచ్చిన లచ్చిరెడ్డి ఆ ఆగంతుకుడిని బలవంతంగా బయటికి పంపారు. ఈ విషయం సోషల్ మీడియా ప్రచారం కావడంతో పట్టణంలో విద్యానగర్‌లో ఆగంతకుడు సంచరించిన ప్రాంతాల్లో సీసీ పుటేజీలను పరిశీలించి, విచారణ చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. మండలంలో గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తున్నారని, అలాంటి వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్‌ఐ సూచించారు.



నేరేడుచర్లలోని విద్యానగర్‌లో ఓ ఇంటిలోకి చొరబడినట్లు సీసీ కెమెరాలో నమోదైన గుర్తుతెలియని వ్యక్తి

నల్లగొండలో రూ.10లక్షల పట్టివేత


నార్కట్‌పల్లి, దేవరకొండ, ఏప్రిల్ 6: నల్లగొండ జిల్లాలో శనివారం నిర్వహించిన తనిఖీల్లో రూ. 10 లక్షలు పట్టుకున్నారు. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి నిబంధనలకు విరుద్ధంగా ఆధారాలు లేకుండా కొందరు డబ్బులు తరలిస్తుండగా తనిఖీల్లో భాగంగా పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు.

● నార్కట్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో రూ.4లక్షలను శనివారం పట్టుకున్నట్లు ఎస్‌ఐ ఎన్.అంతిరెడ్డి తెలిపారు. వీరిలో మహిళా సంఘం సభ్యుల నుంచి సుమారు రూ.2లక్షలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

● చింతపల్లి మండలంలో రూ.6 లక్షల నగదును పట్టుకున్నట్లు ఎస్‌ఐ యాదయ్య తెలిపారు. చింతపల్లి మండలంలోని సాయిబాబా ఆలయ వద్ద తనిఖీలు చేపట్టారు. నసర్లపల్లి గ్రామానికి చెందిన వెంకటయ్య నిబంధనలకు విరుద్ధంగా లక్ష రూపాయలు తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. సాయంత్రం నసర్లపల్లి రిజర్వాయర్ వద్ద స్పెషల్ పోలీసులు, స్పెషల్ పార్టీ తనిఖీలు నిర్వహించి దేవరకొండ మండలం మడమడక గ్రామానికి చెందిన నారవబోయిన శ్రీకాంత్ వద్ద రూ.5 లక్షలు పట్టుకున్నట్లు తెలిపారు. పంచనామా నిర్వహించి జిల్లా ఉన్నతాధికారులకు పంపినట్లు ఆయన తెలిపారు. మొత్తం రూ. 6 లక్షలు పట్టుబడినట్లు ఎస్‌ఐ యాదయ్య వెల్లడించారు.

బీఆర్ఎస్ నాయకులకు మతి భ్రమించింది

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్, ఏప్రిల్ 6: రాష్ట్రంలో పదేళ్లపాటు ముఖ్యమంత్రిగా చేసిన కేసీఆర్, ఆ పార్టీ నాయకులకు మతి భ్రమించిందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలపై గద్దల్లాగా వాలుతానని కేసీఆర్ అంటున్నారని, గద్దలు, డేగలు శ్మశానంలో వాలతాయే తప్ప ప్రజల మధ్య కాదని విమర్శించారు.మాజీ సీఎం గాయిగాయిగా మాట్లాడుతున్న భాషను చూస్తుంటే మైండ్ పూర్తిగా ఖరాబైనట్లు అనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో ఇరిగేషన్, హెల్త్, విద్యావ్యవస్థను నాశనం చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా అని ఆయన ప్రశ్నించారు. నాగార్జునసాగర్ ఉప ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు లిఫ్టును ఏడాదిలో పూర్తి చేస్తానని, కేసీఆర్ అప్పటి మంత్రిగా ఉన్న జగదీష్‌రెడ్డి హామీ ఇచ్చి ఇంతవరకు మొదలు పెట్టలేదన్నారు. ఉమ్మడి జిల్లా మాజీ మంత్రి చెప్పేదంతా అసత్యం, అబద్ధంగా ఉంద ని, ఉమ్మడి జిల్లాలో ఇష్టానుసారంగా భూమిని, ఇసుకను దోచుకుని ఎడారిగా మార్చారని ఆరోపించారు. లిక్కర్‌దందాలో జైలుకుపోయిన కవిత గురించి, నరేంద్రమోదీ గురించి మాట్లాడకుండా బీజేపీకి బీ టీమ్‌గా కేసీఆర్ పనిచేస్తున్నారని విమర్శించారు. కరీంనగర్ పర్యటనలో కాంగ్రెస్ పాలనపై సీఎం రేవంత్‌రెడ్డి, కోమటిరెడ్డి బ్రదర్స్‌పై కేసీఆర్ చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సమావేశంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజార్ల శంభయ్య, టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యుడు చామల శ్రీనివాస్, కట్టంగూరు మాజీ జడ్పీటీసీ యాదగిరి పాల్గొన్నారు.

ఎంజీయూ పరిధిలోని డిగ్రీ పరీక్షల ఫీజు చెల్లింపునకు
22 వరకు గడువు

నల్లగొండ, ఏప్రిల్ 6: మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ 2, 4, 6 సెమిస్టర్ల రెగ్యులర్, 1, 3, 5 సెమిస్టర్ బ్యాక్‌లాగ్ విద్యార్థులు ఈ నెల 22వ తేదీలోగా పరీక్ష ఫీజు చెల్లించాలని పరీక్షల నియంత్రణ అధికారి ఉపేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అదేవిధంగా రూ.100 అపరాధ రుసుముతో ఈ నెల 24 వరకు ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. దీంతో సీబీసీఎస్ విధానంలో 2016 -17, 2017 -18, 2018-19 విద్యా సంవత్సరం బ్యాక్‌లాగ్ విద్యార్థుల కోసం చివరి అవకాశం కల్పించామన్నారు. ఈ నోటిఫికేషన్ ద్వారా 2016 నుంచి 2019 వరకు యునివర్సిటీ పరిధిలోని చదివిన విద్యార్థులు ఉత్తీర్ణత సాధించకపోతే ఈ నెల 22వ తేదీన వరకు ఫీజు చెల్లించవచ్చని, రూ.100 అపరాధ రుసుముతో 24వ తేదీ వరకు చెల్లించాలని కోరారు.

అదుపుతప్పి బావిలో పడిన కారు

మునుగోడు, ఏప్రిల్ 6: అతివేగంతో వచ్చిన కారు అదుపు తప్పి బావిలో పడింది. నలుగురు యువకులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. దీంతో పెనుప్రమాదం తప్పినట్లయింది. ఈ ప్రమాదం మునుగోడులో శుక్రవారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... మండల పరిధిలోని జమస్తాన్‌పల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడి పుట్టిన రోజు వేడుకలకు సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన ఇద్దరు, అదే మండలం సర్వేల్‌తో పాటు చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామానికి చెందిన ఒక్కొక్కరు నలుగురు యువకులు హాజరయ్యారు. వేడుకల అనంతరం తిరిగి వారి ఇళ్లకు శుక్రవారం అర్ధరాత్రి తిరుగు పయనమయ్యారు. మార్గమధ్యలో మునుగోడు మండల కేంద్రం దాటిన తర్వాత మూలమలుపు వద్దగల బావిలో పడిపోయింది. దీంతో గమనించిన స్థానికులు ఆ యువకులను తాడు సహాయంతో బయటకు తీసే ప్రయత్నం చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. స్థానికులు, పోలీసులు కలిసి నలుగురు యువకులను బయటకు తీశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించారు. వారికి స్వల్ప గాయాలు మినహా ఏమి కాకపోవటంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

యువకుడికి తీవ్రగాయాలు

మునుగోడు, ఏప్రిల్ 6: రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదం నల్లగొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలోని చొల్లేడు రహదారిలోని చర్చి సమీపంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. చొల్లేడు గ్రామానికి చెందిన మేడ రాకేష్ అనే యువకుడు తన సొంత పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై మండల కేంద్రానికి వచ్చి తిరుగుపయనమయ్యాడు. చొల్లేడు మార్గంలో చర్చి సమీపంలో జరిగిన ప్రమాదంలో రాకేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అపస్మారక స్థితిలో పడిపోయిన బాధితుడిని గమనించిన స్థానికులు వెంటనే ఆస్పత్రి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం జిల్లా కేంద్రానికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

అడుగంటుతున్న భూగర్భ జలాలు

- చౌటుప్పల్‌లో పెరిగిన నీటి వినియోగం
- తాగునీటి సరఫరాపై ముందస్తు ప్రణాళిక
- నీటి పొదుపుపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 6: మునిసిపాలిటీలో పరిధిలో రెండేళ్లుగా అనావృష్టి పరిస్థితులు ఏర్పడ్డాయి. పట్టణం మునిసిపాలిటీగా రూపాంతరం చెందడంతో తాళ్లసింగారం, లింగోజిగూడెం, తంగేడుపల్లి, లక్కారం లాంటి గ్రామ పంచాయతీలు మునిసిపాలిటీలో విలీనమయ్యాయి. దీంతో ఈ గ్రామాల నీటి సరఫరా బాధ్యత కూడా మునిసిపాలిటీపై పడింది. రెండేళ్లుగా అనావృష్టి పరిస్థితులు నెలకొనడంతో మునిసిపాలిటీలోని చౌటుప్పల్, లక్కారం, తంగడపల్లి, తాళ్లసింగారం, లింగోజీగూడెంలలోని చెరువులు, కుంటలు ఎండిపోయాయి. రెండు సంవత్సరాలుగా ఈ చెరువులు, కుంటలలో చుక్క నీరు లేని పరిస్థితి నెలకొంది. దీంతో బోరు బావులలోని భూగర్భ జలాలు రోజు రోజుకు పడిపోతుండడంతో మునిసిపాలిటీ బోరు బావుల నుంచి నీరు తక్కువగా వస్తోంది. చెరువులు, కుంటలలో వర్షపు నీరు ఉన్నప్పుడు భూగర్భ జలాలు పైపైకి వచ్చేవి. బోర్ డ్రిల్లింగ్ చేస్తే 100 అడుగులలోనే నీరు ఉబికి వచ్చేది. అండర్ గ్రౌండ్ ఇళ్లలో నీటి ఊటలు వచ్చేవి. అలాంటిది నేడు 600 ల నుంచి వెయ్యి అడుగుల లోతు బోరు బావులను డ్రిల్లింగ్ చేసినా కూడ నామ మాత్రంగానే నీరు వస్తుంది. ఈ పరిణామాలతో అనేక ఇళ్లలోని బోరు బావుల లో నీళ్లు తగ్గి పోయాయి.



చుక్క నీరు లేని చౌటుప్పల్ చెరువు

వేసవి కావడంతో నీటి వినియోగం కూడ కాస్త ఎక్కువగానే ఉంటుంది. మంచి నీటి సమస్య తలెత్తకుండా అధికారులు పకడ్బందీగా ముందస్తు ప్రణాళికను రూపొందించారు. కొత్తగా బోరు బావులను తవ్వించడం, పాత బోరు బావులను ఫ్లెషింగ్ చేయించడం, నిరుపయోగంగా ఉన్న బోరు బావులను ఉపయోగంలోకి తీసుకురావడం, ప్రైవేట్ వ్యక్తులకు చెందిన బోరు బావులను వాడుకోవడం వంటి చర్యలను ముందు జాగ్రత్తగా చేపట్టారు. వర్షాలు కురిసేవరకు మంచినీటిని పొదుపుగా వాడుకోవాలని, అనవసరపు నీటి వినియోగాన్ని తగ్గించుకోవాలని ప్రజలకు చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పర్యవేక్షణలో అధికారులు, సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు.



చౌటుప్పల్ పట్టణం వ్యూ

వలస కూలీలకు అడ్డాగా

జీవనోపాధి కోసం బీహార్, చత్తీస్‌గఢ్, హర్యానా, ఒడిశా, పశ్చిమబెంగాల్ తదితర రాష్ట్రాల నుంచి వేల సంఖ్యలో వలస కూలీలకు మునిసిపాలిటీ ప్రధాన అడ్డాగా మారింది. జనాబా లెక్కలలోకి రాని ప్రజలు వేల సంఖ్యలో ఇక్కడ జీవిస్తున్నారు. దీంతో మంచినీటి వినియోగం రోజు రోజుకూ పెరుగుతోంది.

కూడలి ప్రాంతం...

65 వ నంబరు జాతీయ రహదారిపై ఉన్న చౌటుప్పల్ మునిసిపాలిటీ అనేక మండలాలకు కూడలి ప్రాంతంగా ఉండడంతో ప్రతి రోజు 20 నుంచి 30 వేల మంది తమతమ అవసరాల నిమిత్తం వచ్చి వెళుతుంటారు. సంస్థాన్‌నారాయణపురం, గట్టుప్పల్, మునుగోడు (పార్ట్), చిట్యాల (పార్ట్), వలిగొండ (పార్ట్), ఇబ్రహీంపట్నం (పార్ట్) మండలాలతో పాటు హైదరాబాద్‌కు చెందిన వేలాది మంది ప్రజలు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు నిత్యం వచ్చి వెళుతుంటారు.

ప్రచారానికే పరిమితమైన భగీరథ పథకం

ఇంటింటికి మిషన్ భగీరథ పథకం నీళ్లు ప్రచారానికే పరిమితమైంది. మునిసిపాలిటీలో ఈ పథకం కింద సరఫరా చేసే కృష్ణా జలాలకు ప్రత్యేక పైప్ లైన్‌ను ఏర్పాటు చేయలేదు. దీంతో మునిసిపాలిటీకి చెందిన బోరు బావుల నీటిలోనే కృష్ణా జలాలను మిక్సింగ్ చేసి నల్లాల ద్వారా ఇళ్లకు సరఫరా చేస్తున్నారు. ఈ నీటిని అవసరాలకు మాత్రమే ప్రజలు వినియోగించుకుంటారు తప్ప తాగే పరిస్థితి లేదు. మిషన్ భగీరథ పథకం పైలాన్ ను నిర్మించిన నాటి ప్రభుత్వం మునిసిపాలిటీలో మాత్రం ప్రత్యేకంగా ఇంటింటికి కృష్ణా జలాలను సరఫరా చేసేందుకు ప్రత్యేక పైప్ లైన్‌ను ఏర్పాటు చేయించక పోవడం దురదృష్టకరమని ప్రజలు పేర్కొంటున్నారు. ఈ పైలాన్‌ను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2015 జూన్ 8న ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు.

28 బోరుబావుల ద్వారా మంచినీటి సరఫరా

మిషన్ భగీరథ పథకంతో పాటు మునిసిపాలిటీలోని ప్రజలకు 28 బోరుబావుల ద్వారా మంచినీటిని అందిస్తున్నారు. రానున్న రెండు, మూడు నెలల పాటు మునిసిపాలిటీలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా చూసేందుకు చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ వెంకటేశ్వరనాయక్ ప్రత్యేక కార్యాచరణను రూపొందించారు. అందులో బాగంగా ప్రైవేట్ వ్యక్తుల కు చెందిన 23 బోరు బావులను మునిసిపాలిటీ ప్రజల కోసం అగ్రిమెంట్ చేసుకున్నారు. గృహ యజమానుల నుంచి తాత్కాలికంగా తీసుకున్న మరోక పది బోరు బావులను వినియోగించుకుంటున్నారు. అందుకు గాను బోరుబావులకు సంబంధించిన విద్యుత్ బిల్లులను మునిసిపాలిటీ నుంచి చెల్లించేందుకు నిర్ణయం తీసుకున్నారు. నెల రోజులలో కొత్తగా నాలుగు బోరు బావులను డ్రిల్లింగ్ చేయించగా రెండు అంగుళాల నీరు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఆరు పాత బోరు బావులను ఫ్లెషింగ్ చేయించడంతో పాటు నిరుపయోగ జాబితాలో ఉన్న 9పాత బోరు బావులను ఉపయోగంలోకి తెచ్చారు.

పరిశ్రమలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు..

మునిసిపాలిటీలో సుమారు 1.50 లక్షల జనాభా ఉండడంతో మంచి నీటి వినియోగం అధికమైంది. మునిసిపాలిటీ లెక్కల ప్రకారంగా 6,860 నివాస గృహాలు, 23ప్రభుత్వ కార్యాలయాలు, 452 గృహాలు కమ్ వ్యాపార మడిగెలు ఉన్నాయి. మునిసిపాలిటీలో నమోదు జరగని నివాస గృహాలు, వ్యాపార మడిగెలు వెయ్యికి పైచిలుకు ఉంటాయి. అద్దెల కోసం నాలుగు అంతస్తుల భవనాలు అనేకం వెలిశాయి. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు 20కి పైగా ప్రైవేట్ ఆసుపత్రులు నడుస్తున్నాయి. సుమారు 50కి పైగా ప్రభుత్వ ప్రైవేట్ విద్యాసంస్థల్లో వేలాది మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. మండలంలో వందకు పైగా ఉన్న పరిశ్రమల్లో 20 వేలకు పైగా ఉద్యోగులు, కార్మికులు పని చేస్తుంటారు. ఇందులోని 80 నుంచి 90 శాతం మంది మునిసిపాలిటీలోనే నివాసం ఉంటున్నారు. వీటికి తోడుగా ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంతకు మూగజీవాలతో పాటు క్రయ విక్రయదారులు పెద్ద సంఖ్యలో వస్తుంటారు. అంచనాలకు మించిన వివిధ వర్గాలకు చెందిన ప్రజలు మునిసిపాలిటీలో నివసిస్తుండడంతో మంచినీటి వినియోగం పెరిగిపోయింది. రెండేళ్లుగా అనావృష్టి పరిస్థితులు నెలకొని చెరువులు, కుంటలు ఎండపోవడం, భూగర్భజలాలు పడిపోవడం వంటి పరిణామాలతో బోరు బావుల నుంచి వచ్చే నీరు కొంత మేరకు తగ్గిపోయింది. అయినా కూడ ప్రజలకు ఇబ్బందులు జరగకుండా నీటిని సరఫరా చేస్తున్నారు. రానున్న రెండు నెలల పాటు మంచినీటి సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలను తీసుకోవడంలో మునిసిపాలిటీ నిమగ్నమైంది. మంచి నీటి సరఫరా విషయంలో చైర్మన్ వెన్‌రెడ్డి రాజు ప్రతీ రోజు అధికారులతో సమీక్షలు చేస్తూ తగిన సలహాలు, సూచనలు చేస్తున్నారు.

నీటి ఎద్దడి నివారణ ప్రత్యేక కార్యాచరణ



తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాం. నీటి ఎద్దడి తలెత్తే అవకాశాలు గల కాలనీలను గుర్తించి అందుకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే చేపట్టాం. గృహాల్లోని బోరు బావులను తమ ఆధీనంలోకి తీసుకుని చుట్టు పక్కల ఇళ్లకు సరఫరా చేస్తున్నాం. అందుకు మునిసిపాలిటీ నుంచి విద్యుత్ బిల్లులను చెల్లిస్తున్నాం. మంచి నీటి అవసరం ఏర్పడినప్పుడు వాడుకునేందుకు ప్రైవేట్ వ్యక్తులకు చెందిన బోరు బావులను గుర్తించి అగ్రిమెంట్ చేసుకున్నాం. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మునిసిపాలిటీలో మంచినీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని రకాల ముందస్తు చర్యలను చేపట్టాం.

-వెన్‌రెడ్డి రాజు, చైర్మన్, చౌటుప్పల్ మునిసిపాలిటీ

సంక్షిప్తంగా..

సంస్థాన్‌నారాయణపురం: పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించనున్న అధికారులు తమ విధులను సక్రమంగా బాధ్యతగా నిర్వహించాలని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి కోరారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

వలిగొండ: పోలింగ్ ఆఫీసర్ తమ విధులను సక్రమంగా నిర్వహించాలని భువనగిరి ఆర్డీవో అమరేందర్ అన్నారు. మండల కేంద్రంలో పోలింగ్ అధికారులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ ఆలకుంట్ల శ్రీనివాస్, ఎడవెల్లి భిక్షమయ్య, బద్దం సంజీవరెడ్డి, నరేందర్‌రెడ్డి, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఎన్నికల నిర్వహణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని చౌటుప్పల్, భువనగిరి ఆర్డీవోలు శేఖర్‌రెడ్డి, అమరేందర్ అన్నారు. పట్టణంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు మట్టయ్య, నరేందర్‌రెడ్డి, తహసీల్దారు బి.శ్రీకాంత్‌రెడ్డి, నాగేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మోటకొండూర్: ఎన్నికల విధులు, బాధ్యతలపై అదనపు పోలింగ్ అధికారులు పూర్తిస్థాయిలో అవగహన కలిగి ఉండాలని తహసీల్దార్ శాంతిలాల్ అన్నారు. మండల కేంద్రంలో ఎన్నికల శిక్షణా కార్యక్రమాన్నిహించారు.

వలిగొండ: వరి కోత మిషన్‌తో వరి పంటను కోసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ శాఖ ఏఈ మచ్చేందర్ తెలిపారు. మండల కేంద్రంలో విలేఖరులతో మాట్లాడుతూ వరి కోత మిషన్‌తో వరి కోసేటప్పుడు విద్యుత్ తీగలు తగిలే అవకాశం ఉందని, సంబంధిత లైన్‌మెన్‌కు ఎల్‌సీ తీసుకోవాలని అడగాలని సూచించారు. ఎల్‌సీ ఇచ్చిన తర్వాతనే వరి కోతలు మొదలు పెట్టాలన్నారు.

మోత్కూరు/ఆత్మకూరు(ఎం) : నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం జిల్లా కార్యదర్శి, భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్‌ను పార్లమెంటుకు పంపించాలని పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు కోరారు. మండలంలోని రాగిబావి గ్రామంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. నాయకులు పసునూరి చంద్రారెడ్డి, దడిపెల్లి ప్రభాకర్ పాల్గొన్నారు. ఆత్మకూరు(ఎం) మండలంలోని మొరిపిరాల, మోదుగుకుంట, కొరటికల్ గ్రామాల్లో నిర్వహించిన సమావేశాల్లో సీపీఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, నాయకులు రచ్చ గోవర్ధన్, అంజయ్య, ఇంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, శోభ, రాములమ్మ, పాల్గొన్నారు.

భువనగిరి టౌన్: తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా భువనగిరి చెందిన కోచ్ గుర్రం కృష్ణ నియమితులయ్యారు. హైదరాబాదులో జరిగిన అసోసియేషన్ సమావేశంలో ఆయనను నియమించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులిగా జిల్లాకి చెందిన మీసాల పరమేశం, ఏర్పుల శివప్రసాద్, టి మల్లేష్‌గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు వారిని పలువురు అభినందించారు.

భువనగిరి టౌన్: ప్రతి భారతీయుడి ఇంటిలో రాజ్యాంగం ఉండాలని మునిసిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. భువనగిరిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తిని కొనసాగిస్తేనే దేశం సమగ్రంగా ఉంటుందన్నారు. అంబేడ్కర్ జయంతి రోజున నిర్వహించనున్న జై భీమ్ యాత్రను విజయవంతం చేయాలన్నారు. యాత్ర పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్ నర్సింగ్‌నాయక్, ఈరపాక నరసింహ, నాయకులు బర్రె నరేష్, మేడి కోటేష్, పడిగెల ప్రదీప్, ధీరావత్ రాజేష్, స్టాన్లీ, అశోక్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ టౌన్ : ఉగాది సందర్భంగా ఈ నెల 9న గ్రామీణ కళల పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో స్థానిక రామాలయంలో నిర్వహించే బాల నాగమ్మ కథ యక్షగాన ప్రదర్శనను విజయవంతం చేయాలని సమితి అధ్యక్షుడు పి.శ్రీధర్ బాబు కోరారు. పట్టణంలో కరపత్రాలను విడుదల చేశారు.

CLASSIFIEDS

హోమ్ లోన్స్ ఇవ్వబడును

★ ముత్తూట్ ఫిన్‌కార్ప్ సంస్థ నుండి మీ ఇంటిపై (స్థాపి రేకులు) లోన్ ఇవ్వబడును. ఐ.టీ అవసరం లేదు, సింగిల్ డాక్యుమెంట్‌కు, చిరు వ్యాపారులకు, కూలీ పనివారికి, నెల జీతం వచ్చు వారికి లోన్ ఇవ్వబడును. సంప్ర: 9985342159

AJY_135245

WANTED

» SOUS CHEF for Newly Opening Multi - Cuisine Restaurant in VIJAYAWADA, AP (South Indian, Chinese & Continental). Exp: 8 + Years, Qual: Degree, Resume : m3344b@gmail.com

AJB-182035

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించబడు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

4 Lines CLASSIFIED

NLG+SRPT+YGT (3Dist)

210/- Only

Extra Line 45/- Only

For Ads Contact :

NALGONDA DIST 9985413656 9985413365

SURYAPET DIST 9703618713, 9985401015

YADADRI BHONGIRI DIST 9177572576

దేశాభివృద్ధి కోసం నాలుగు దశాబ్దాల పోరాటం

- ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు



భువనగిరిలో బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్

ఆంధ్రజ్యోతి-న్యూస్‌నెట్‌వర్క్: బీజేపీ నాలుగు దశాబ్దాలుగా దేశ సంక్షేమం, అభివృద్ధి కోసం రాజీలేని పోరాటం చేస్తోందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. శనివారం భువనగిరిలో నిర్వహించిన బీజేపీ 44వ ఆవిర్భావ దినోత్సవంలో ఆయన పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారు. దేశం కోసమే బీజేపీ ఆవిర్భవించిందని, అవినీతి, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా ప్రజా సంక్షేమం కోసమే పని చేస్తోందని అన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్త, ఉపాధ్యక్షులు జెన్నపల్లి శ్యాంసుందర్‌రెడ్డి, పట్నం శ్రీనివాస్, వైజయంతి, పి.ఉమాశంకర్‌రావు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రత్నపురం బలరాం, ఉడుత భాస్కర్, ఉదయగిరి విజయ్‌కుమార్ పాల్గొన్నారు. భువనగిరి మండలంలోని గంగసానిపల్లి, బీఎన్‌తిమ్మాపూర్ తదితర గ్రామాల్లో పార్టీ జెండాను కిసాన్ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాసు రాజు కాలభైరవ, చీర్క సురేష్‌రెడ్డి ఆవిష్కరించారు.

- తుర్కపల్లి మండల నాయకులు పడాల శ్రీనివాస్, నాయకులు బానోతు చత్రునాయక్, యాట పెంటయ్య, మేకల శ్రీనివాస్, జక్కుల వెంకటేశ్‌యాదవ్ ఉన్నారు.
- వలిగొండ మండలంలో నాయకులు బోళ్ల సుదర్శన్, లింగస్వామి, కృష్ణ, యాదిరెడ్డి, సత్తయ్య పాల్గొన్నారు.
- రామన్నపేటలో బీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య నాయకులు ముగ్గు నరసింహ, గట్టు శ్రీనివాస్, శ్రీనివాస్, మధుకర్‌రెడ్డి ఉన్నారు.
- చౌటుప్పల్‌లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ పి.శ్రీధర్‌బాబు, పార్టీ మునిసిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, డి.బిక్షమాచారి, పోలోజు శ్రీనివాస్‌చారి, వనం ధనుంజయ్య, ప్రమీల, ఐలయ్య ఉన్నారు.
- ఆత్మకూరు(ఎం)లో నాయకులు తడిసిన మల్లారెడ్డి, ఎం.నరేష్, శ్రీహరి, బి.ఉప్పలయ్య, పరుషరాములు ఉన్నారు.
- యాదగిరిగుట్టలో నాయకులు కర్రె ప్రవీణ్, ఆకుల చంద్రమౌళి, నల్ల వాసుదేవరెడ్డి, భాను, శ్యామ్ ఉన్నారు.
- మోత్కూరులో నాయకులు కొణతం నాగార్జునరెడ్డి, దొంతి నర్సింహారెడ్డి, గౌరు శ్రీనివాస్, సోమయ్య ఉన్నారు.
- సంస్థాన్‌నారాయణపురం మండలంలో నాయకులు దోనూరు వీరారెడ్డి, సురివి రాజుగౌడ్, నాయకులు ఉన్నారు.
- భూదాన్‌పోచంపల్లిలో నాయకులు డబ్బికార్ సాహేష్‌కుమార్, ఎన్నం శివకుమార్, చిక్క కృష్ణ, బస్వలింగం ఉన్నారు.

'జన జాతర'కు తరలిన కాంగ్రెస్ నేతలు



వలిగొండలో తుక్కుగూడ సభకు తరలివెళుతున్న నాయకులు

ఆంధ్రజ్యోతి-న్యూస్‌నెట్‌వర్క్: తుక్కగూడలో నిర్వహిస్తున్న జన జాతర సభకు భువనగిరి మండలం నుంచి డీసీసీ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పచ్చిమట్ల శివరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. నాయకులు ఎలిమినేటి కృష్ణారెడ్డి, చిక్కుల వెంకటేష్, మచ్చ నరసింహగౌడ్, మొగులు లక్ష్మయ్య, స్వామి ఉన్నారు.

- వలిగొండ మండలం నుంచి ఎంపీపీ నూతి రమేష్ రాజు, జడ్పీటీసీ వాకిటి పద్మాఅనంతరెడ్డి నాయకులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, రవి, సహదేవ్ వెళ్లారు.
- భూదాన్‌పోచంపల్లి మండలం నుంచి నాయకులు తడక వెంకటేష్, భారత లవకుమార్, బిజిలి కుమార్, పాక మల్లేష్‌యాదవ్, మధుసూదన్‌రెడ్డి, రాఘవరెడ్డి వెళ్లారు.
- చౌటుప్పల్ పట్టణంలో వాహన శ్రేణి ని మునిసిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ సమన్వయకర్త బొజ్జ సంధ్యారెడ్డి కాంగ్రెస్ జెండాను ఊపి ప్రారంభించారు. నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహగౌడ్, ప్రధాన కార్యదర్శి పందుల రాజేశ్ గౌడ్, కౌన్సిలర్‌లు కొయ్యడ సైదులు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, సతీష్, గోశిక వినయ్‌కుమార్, సాయిలు, సత్తయ్య, పాండురంగ ఉన్నారు.
- మోటకొండూర్ మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు వాహనాల్లో భారీగా తరలి వెళ్లారు. నాయకులు వంగపల్లి మహేందర్, అనంతుల నవీన్‌రెడ్డి, భాస్కరుని రఘునాథ్ రాజ్, వంగాల మల్లేష్‌గౌడ్, భూమండ్ల అశోక్, రేగు శ్రీనివాస్, వంగపల్లి శ్రీనివాస్, రేగు చంద్రశేఖర్, బుగ్గ మహేష్, లోడె మల్లేష్, ఇస్తారి, సిద్ధులు, మహేష్, రాజశేఖర్, మధు ఉన్నారు.

అవార్డులు బాధ్యతలను పెంచుతాయి



వివిధ రంగాల్లో సేవలు అందించిన వారికి అవార్డులు అందజేస్తున్న నిర్వాహకులు

మోత్కూరు, ఏప్రిల్ 6: అవార్డులు గ్రహీతల బాధ్యతలు పెంచుతాయని రెడ్‌క్రాస్ జిల్లా చైర్మన్ డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మోత్కూరి విజయలక్ష్మి మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో శనివారం మోత్కూరులో రిటైర్డు ఉద్యోగుల సంఘం భవనంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల ప్రదానోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. వివిధ రంగాల్లో సామాజిక సేవలు అందిస్తున్న వారిని గుర్తించి వారికి అవార్డులు ప్రదానం చేయడం ద్వారా వారిని ప్రోత్సహించినట్లువుతుందన్నారు. పురస్కారాలు అందించిన ట్రస్టు చైర్మన్ మోత్కూరి బ్రహ్మచారిని ఆయన అభినందించారు. సేవా నేస్తం పేరిట సూరోజు భాస్కరాచారి, కోక బిక్షం, జె.సుబ్రమణ్యశర్మ, అన్నెపు వెంకట్, మన్నెరాములు, బిల్లకంటి గోవర్ధన్‌రెడ్డి, కాంబోజు మహేందర్, కూరెల్ల అలివేలు మంగమ్మ, జిట్ట సైదమ్మ, మొగుళ్లపల్లి సోమయ్య, అండెం దయాకర్‌రెడ్డి, పోచం నారాయణ, గుమిడెల్లి వెంకన్న, అన్నెపు నర్సయ్య, సిరసు సురేష్, గుండగోని రామచంద్రు, నల్ల స్వప్నలకు అవార్డులు అందించారు. ట్రస్టు చైర్మన్ బ్రహ్మచారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత, తెలుగు ప్రాచ్య కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ మోత్కూరు నరహరిశాస్త్రి, సీనియర్ జర్నలిస్టు ఎస్‌ఎన్.చారి, పానుగంటి ప్రద్యుమ్నాచారి, మోత్కూరు శ్రీనివాస్, అవిశెట్టి అవిలిమల్లు, కోమటి మత్స్యగిరి, బయ్యని రాజు, కవిత, శివ, సరిత, సంతోషి, మర్రి ఆనందం, టి.మనోహరాచారి, యాదగిరి పాల్గొన్నారు.

విలువతో కూడిన విద్యను అందించాలి



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న జూనియర్ సివిల్ జడ్జి చందన

రామన్న పేట, ఏప్రిల్ 6: నేటి విద్యార్థులకు విలువతో కూడిన నాణ్యమైన విద్యను అందించాలని రామన్నపేట అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.చందన సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవాన్ని స్థానిక ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మారుతున్న నేటి సామాజిక మార్పులను దృష్టిలో పెట్టుకొని విద్యార్థి దశలోనే వారిలో నైతిక విలువలు పెంపొందించే విధంగా విద్యాబోధన సాగించాలని అన్నారు. సాహితీవేత్త, మధురకవి కూరెళ్ల విఠలాచార్య మాట్లాడుతూ ఒక వ్యక్తి సర్వతోముకాభివృద్ధిలో విద్య అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తోందని అన్నారు. సమాజంలో కీలకమైన మార్పులు తీసుకరావడం ఒక విద్యా వ్యవస్థ ద్వారానే సుసాధ్యం అవుతుందని అన్నారు. ఎంపీపీ నాగటి ఉపేందర్ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రకాలుగా తీర్చిదిద్దుతున్న పాఠశాల ఉపాధ్యాయులను, ఈ విధంగా ప్రోత్సహిస్తున్న పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు పలుసం మాధవి, కనతాల సాయిశ్రీలను సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గంగుల నరేందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్, జెవీఎన్‌ఎస్ మణి, డైరెక్టర్లు జెల్ల వెంకటేశం, ఊట్కూరి నర్సింహ, ఎండి.అజీమోద్దీన్, ఉపాధ్యాయులు రషీద్, మురళి, నరేష్, ప్రవీణ్, అయితరాజు శ్రీనివాస్, సత్తయ్య, స్వామి, శ్రీనివాస్, జానకి, ఉమారాణి, లక్ష్మీదేవి, పునందాస్, వినోద, మహాలక్ష్మీ, మానస, విజయలక్ష్మీ, కరుణ, మమత, లావణ్య, అస్మా పాల్గొన్నారు.

రెండో స్థానంకోసం బీజేపీ, బీఆర్‌ఎస్ పోటీ

- కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త సంధ్యారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సంధ్యారెడ్డి

చౌటుప్పల్ టౌన్, ఏప్రిల్ 6: భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో బీజేపీ, బీఆర్‌ఎస్ రెండో స్థానం కోసం పోటీ పడుతున్నాయని కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ సమన్వయకర్త బొజ్జా సంధ్యారెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణంలోని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శనివారం సంధ్యారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, బీజేపీ, బీఆర్‌ఎస్ ప్రజా విశ్వాసాన్ని కోల్పోయి నామ మాత్రంగా మారిపోయాయని అన్నారు. మునుగోడులో కాంగ్రెస్‌కు 50 వేల మెజార్టీ వస్తుందని, భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి 4 లక్షల బారీ మెజార్టీతో ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ బ్లాక్, మునిసిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనా రెడ్డి, సుర్వి నర్సింహ్మ గౌడ్, నాయకులు మొగుదాల రమేష్, పందుల రాజేష్, వి. సత్తయ్య, ఆవుల యేసు, రాకేష్ రెడ్డి లు పాల్గొన్నారు.

బీటీ.రణదీవె స్ఫూర్తితో ఉద్యమాలు



రణదీవె చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

రామన్నపేట, ఏప్రిల్ 6: అఖిలభారత కార్మికోద్యమనేత బీటీ.రణదీవె స్ఫూర్తితో కార్మికులు తమ హక్కుల సాధనకు ఉద్యమాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిలుపునిచ్చారు. భారత కార్మిక ఉద్యమ నేత బిటి రణదీవ 34వ వర్ధంతి సందర్భంగా రామన్నపేటలో సీఐటీయు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేశం మాట్లాడుతూ బీటీ.రణదీవె దేశ వామపక్ష ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసిన కార్మికోద్యమ సారథి అని కొనియాడారు. సీఐటీయూ వ్యవస్థాపక సభ్యులుగా ఉండే అనేక కార్మిక పోరాటాలకు సారధ్యం వహించారన్నారు. బీటీ రణదీవె స్ఫూర్తితో కార్మిక పోరాటాలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్‌రెడ్డి, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షుడు జల్లెల పెంటయ్య, సీఐటీయూ మండల కన్వీనర్ గొరిగె సోములు, జిల్లా కమిటీ సభ్యులు బొడ్డుపల్లి వెంకటేశం, మండల నాయకులు వంగాల మారయ్య, నకిరేకంటి రాము, తరిగొప్పుల వెంకట్‌రెడ్డి, పిట్టల శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

అడ్డగూడూరు, ఏప్రిల్ 6: గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అడ్డగూడూరు మండలంలోని ఆజీంపేట గ్రామానికి చెందిన మారోజు శ్రీనివాసచారి (35) 10 సంవత్సరాల నుంచి ఉపాధి కోసం ఘట్కేసర్ పట్టణానికి వలస వెళ్లాడు. వడ్రంగి వృత్తి చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. తన సొంత గ్రామమైన ఆజీంపేటకు శుక్రవారం రాత్రి వస్తుండగా పాటిమట్ల ఎక్స్ రోడ్డు వద్ద బస్ దిగి ఆజీంపేటకు నడుచుకుంటూ వెళుతుండగా మార్గమధ్యలో పాట్ల వెంచర్ సమీపంలో అతి వేగంతో వెనుక నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం శ్రీనివాసచారిని ఢీకొనడంతో తల వెనుక భాగంలో బలమైన గాయం తగిలింది. అటు నుంచి వెళుతున్న వాహనదారుడు చూసి పోలీసులకు సమాచారం ఇవ్వగా 108లో భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు. శనివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసునట్లు ఎస్.ఐ డి.నాగరాజు తెలిపారు. శ్రీనివాసచారి భార్య స్వాతి సంవత్సరం క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. వీరి ఒక కుమార్తె రితికా(4), కుమారుడు అద్విత్(1) ఉన్నారు. పిల్లలు తల్లిదండ్రులను ఇద్దరినీ కోల్పోవడంతో బంధువులు, గ్రామస్థులు కంటతడిపెట్టారు.

పెళ్లి కుదరడం లేదని మనస్తాపంతో..

భువనగిరి రూరల్, ఏప్రిల్ 6: పెళ్లి కుదరడం లేదని మనస్తాపానికి గురై ఓ యువకుడు రైలు కింద పడి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం భువనగిరి శివారులోని బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్‌లో చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. భువనగిరి పట్టణంలోని హౌసింగ్ బోర్డుకు చెందిన తెల్జూరి మహేందర్‌యాదవ్ పట్టణంలోని స్థానికంగా ఫర్నిచర్ దుకాణంలో హెల్పర్‌గా పని చేస్తున్నాడు. వివాహం కోసం పెళ్లి సంబంధాలు చూస్తున్నా కుదరకపోవడంతో మద్యానికి బానిసై బీబీనగర్ -నడికుడి రైల్వే మార్గంలోని బొమ్మాయిపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన రైల్వే సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి వెళ్లి అతని మృతదేహం వద్ద పంచనామా నిర్వహించి జిల్లా కేంద్ర ఆసుపత్రి మార్చురీకి తరలించారు. హేందర్‌యాదవ్ బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సత్యనారాయణ తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో ఆవు, రెండు దూడల మృతి

యాదగిరిగుట్ట రూరల్, ఏప్రిల్ 6: అనుమానాస్పదస్థితిలో ఆవు, రెండు గేదె దూడలు మృతి చెందాయి. స్థానిక సీఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కాచారం గ్రామానికి చెందిన దడిగె మల్లేష్‌కు చెందిన ఆవు, రెండు గేదె దూడలు శనివారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందాయి. శుక్రవారం రాత్రి యజమాని వాటికి దాణా పెట్టి పెళ్లికి వెళ్లాడు. శనివారం తెల్లవారే సరికి అవి మృతి చెందాయి. వాటికి గుర్తు తెలియని వ్యక్తులు దాణాలో క్రిమి సంహారక మందు కలిపి ఉండవచ్చునని అనుమాన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. మృతికి కారణం అవి పోస్టుమార్టు చేసిన ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహిస్తే మృతికి కారణం తెలుస్తుందని, బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. కాగా ఆవు, దూడల కళేబరాలను విప్ బీర్ల అయిలయ్య పరిశీలించారు. యజమాని మల్లేశంను వివరాలు అడిగి తెలుసుకొని ఓదార్చారు. ఆయన వెంట ఎంపీపీ చీర శ్రీశైలం, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేశ్, గుండ్లపల్లి భరత్‌గౌడ్, మాజీ ఎంపీపీ దడిగె ఇస్తారి తదితరులు ఉన్నారు.

సీతారాంపురంలో చోరీ

గుండాల, ఏప్రిల్ 6: తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ జరిగింది. ఎస్ఐ యాకన్న తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కప్పరి పిచ్చమ్మ ఒంటరి మహిళ కావడంతో రోజూ మాదిరే శుక్రవారం ఇంటికి తాళం వేసి, అదే గ్రామానికి చెందిన తమ బంధువుల ఇంటికి నిద్రించడానికి వెళ్లింది. తెల్లవారు జామున తిరిగి వచ్చి చూడగా తాళం పగులగొట్టి వస్తువులు చిందరవందరగా పడి ఉండడంతో చోరీ జరిగినట్టు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యాకన్న తెలిపారు.